TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
గురువారం మే 2,2024



## 7, 8 తేదీల్లో ఏపీలో ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ




# లక్ష మెజారిటీ ఇస్తే మీకు వంద కోట్ల నిధులిస్తా

## - కోరుట్ల కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

### కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు.

### - సీఎం రేవంత్ రెడ్డి



**అక్షరవిజేత,జగిత్యాల ప్రతినిధి సైదు గంగాధర్ :** కార్మిక సంఘాల సకల జనుల సమ్మె తో డిల్లి ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 17 సార్లు ఈ దేశంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని,బీజేపీ 400 సీట్లు గెలుచుకుని రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ దేశాన్ని కార్పొరేట్ కంపేనీలకు అమ్మలని బీజేపీ చూస్తుంద ని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ని గెలిపిస్తే సామాజిక స్పృహతో బీసీ గణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారుబీసీ గణన చేయాలని మంత్రి వర్గంలో, శాసన మండలిలో తీర్మానం చేశామన్నారు. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందన్నారు.బీజేపీ పార్టీ ని ఎదురిస్తున్నానని నా మీద పగ బట్టి నామీద డిల్లీలో కేసు పెట్టారన్నారు. 10 ఏళ్లలో చంద్రశేఖర్ రావు చేసింది కూడా ఇలాగే చేశారని ఎద్దేవాచేశారు.కేసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడదని మీ దగ్గర సీబీఐ, ఈడి ఉండొచ్చు, నా దగ్గర 4 కోట్ల మంది ప్రజలు ఉన్నారన్నారు.పసుపు బోర్డు ఇస్తామని అని చెప్పి 5 ఏళ్లు అయ్యిందని ఇంతవరకు దాని ప్రస్థాన రావడం లేదన్నారు. కాంగ్రెస్ ముక్తు భారత్ అంటే మేమిచ్చిన రిజర్వే షన్లు రద్దు చేయడమేనా, మేమిచ్చిన తెలంగాణ రద్దు చెయడమేనా అని ప్రశ్నించారు. పార్లమెంట్లో తెలంగాణ రాష్ట్రం తలుపులు బంద్ చేసి తెలం గాణా ఇచ్చిందన్నారు. 5 గంటలకు మీడియా సమావేశం పెట్టి రిజర్వేషన్లు రద్దు చేద్దామను కుంటున్నారో తెలియజేస్తానని,ఖబడ్దార్ ప్రధాన మంత్రి తెలంగాణ గడ్డ మీదకి వచ్చి నన్నే బెదిరిస్తవాడిల్లీలో పోలీస్ స్టేషన్లో ఈరోజు హాజరు కమ్మని అమిత్ షా హుకుం జారి చేశాడని,వీరులు ఏలిన ప్రాంతం మాది బయపెడితే బయపడ మని, మీ ఎంపీలు ఏం పని చేశారోచెప్పాల న్నారు. భయపెట్టి మా మీద పెత్తనం చెయ్యాలను కుంటే నిజాం నవాబ్ లకు, రజాకార్లకు పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు.ప్రధానిని నిధులు అడిగితే గాడిద గుడ్డు ఇచ్చాడన్నారు. 43 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్న జీవన్ రెడ్డి వల్ల పదవులకు వన్నె వచ్చిందని,నా చివరి క్షణం వరకు మా ప్రాంత రైతులకు అండగా ఉండాలని జీవన్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారు.అందరి సహకారంతో జీవన్ రెడ్డిని గెలిపిస్తామని, కేంద్ర మంత్రి వర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిని చేస్తామన్నారు.మీరు లక్ష మెజారిటీ ఇస్తే మీకు వంద కోట్ల నిధులు ఇచ్చే బాధ్యత నాదన్నారు. మిగతా 2 పేజీలో

## పెద్దిరెడ్డి ప్రమేయంతో వైకాపా గూండాల దాడి పూర్వ జడ్జి రామకృష్ణ ఆరోపణ

అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో



బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కక్షగట్టి తన ఇంటిపై దాడికి వైకాపా గూండాలను పురికొల్పారని అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన పూర్వ జడ్జి ఎస్.రామకృష్ణ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దిరెడ్డి కుటుంబీకుల అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నానన్న అక్కసుతోనే తనపై దాడి చేస్తున్నారని, భయాందోళనల మధ్య జీవించాల్సి వస్తోందని వాపోయారు. క్రిమినల్ కేసు పెట్టాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో తాను గతంలో ఫిర్యాదునిచ్చినా కేసు నమోదు చేయలేదని.. దీంతో జిల్లా ఎస్పీని ఆశ్రయించానని తెలిపారు. ఈ విషయంలో తనపై కోపం పెంచుకున్న పెద్దిరెడ్డి కుటుంబీకులు ప్రస్తుతం తన ఇంటిపై దాడి చేయించినట్లు కన్పిస్తోందని అన్నారు.

## కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం



, **అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

భారాస అధ్యక్షుడు కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) 48 గంటల పాటు నిషేధం విధించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడకూడదని పేర్కొంది. ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని నిర్దేశించింది. గతంలో కూడా కేసీఆర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారని వివరించింది. “2019, 2023లలో కూడా ఉల్లంఘించిన మీదట నియమావళిని పాటించాలని ఆయనకు మిగతా 2 పేజీలో

## తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలి సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి సవాల్

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

పదేళ్ల యూపీఏ హయాంలో, తొమ్మిదిన్నరేళ్ల ఎన్‌డీయే ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధికి ఏం చేశారన్న అంశంపై చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రెస్ క్లబ్ లేదా అమరవీరుల స్తూపం లేదంటే భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు చర్చకు రావాలన్నారు. సీఎం తన నెత్తిపై ‘గాడిద గుడ్డు’ బొమ్మ పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీన్ని ప్రజలు నమ్మరని అన్నారు. బహుశా ప్రజలకు తాను ఇచ్చేది ‘గాడిద గుడ్డు’ మాత్రమేనని ఇలా చేస్తున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారని, చేసిన, చేయబోయే పనుల గురించి చెప్పడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. బుధవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డితో కలసి కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పై రోజురోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని మొదట రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఇప్పుడు తన కాళ్ల కింద భూమి కదిలిపోతుండటంతో ఏం చేయాలో తెలియక రోజుకొకలా మాట్లాడుతున్నారని విమర్శించారు. గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి పోటీ అని ఆయన అంటున్నారని.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ భాజపా పౌరుషం చాలని చెప్పారు. రేవంత్‌రెడ్డి ఏరోజైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయన ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడారన్నారు.



మిగతా 2 పేజీలో

## రాహుల్, ప్రియాంకాగాంధీల ప్రచార షెడ్యూల్ ఖరారు



**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**

రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేతల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీలతో పాటు ఇతర ముఖ్యనేతలు మే మొదటి వారంలో విస్తృత ప్రచారం చేపట్టనున్నారు. రాహుల్ గాంధీ ఈ నెల 5న నిర్మల్, గద్వాల్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. 9న కరీంనగర్, సరూర్‌నగర్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని కరీంనగర్, చేవెళ్ల అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. ప్రియాంక ఈ నెల 6న ఎల్లారెడ్డి, తాండూర్, సికింద్రాబాద్‌లలో ప్రచార సభలకు హాజరుకానున్నారు. 7న నర్సాపూర్, కూకట్‌పల్లిల్లో ప్రచారం చేస్తారు.

## తెలంగాణలో పోలింగ్ సమయం పెంచిన ఈసీ


**అక్షరవిజేత,తెలంగాణస్టే**



తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సమయం పెంచుతున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మే 13న జరిగే పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 వరకు కొనసాగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాజకీయ పార్టీల వినతి, వడగాలులు, ఎండ తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయం పెంచినట్లు ఈసీ తెలిపింది. ఓటింగ్ శాతం పెంచేందుకు కూడా ఈ నిర్ణయం దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

## 12 స్థానాలు ఖాయం... శ్రమిస్తే ఇంకా ఎక్కువే భాజపా ముఖ్య నేతలతో అమిత్‌షా

**అక్షరవిజేత, తెలంగాణస్టేట్ బ్యూరో**



ప్రతి అవకాశాన్ని అనుకూలంగా మలచుకుని అత్యధిక స్థానాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని భాజపా అగ్రనేత, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా భాజపా నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రచార సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం 12 లోక్‌సభ స్థానాలు గెలిచేందుకు సానుకూలత ఉందని పార్టీ శ్రేణులు శ్రమిస్తే అంతకంటే ఎక్కువ వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించినట్లు తెలిసింది. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. మిగతా 2 పేజీలో

## 7, 8 తేదీల్లో ఏపీలో ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ఎన్డీయే అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 7, 8 తేదీల్లో రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలు, రోడ్‌షోల్లో ఆయన పాల్గొంటారు. రాజమహేంద్రవరం లోక్‌సభ ఎన్డీయే అభ్యర్థి పురందేశ్వరికి మద్దతుగా 7న సాయంత్రం 3.30 గంటలకు వేమగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు అనకాపల్లి పరిధిలోని రాజుపాలెం సభలో పాల్గొంటారు. 8న సాయంత్రం 4 గంటలకు పీలేరు సభలో పాల్గొని, రాత్రి 7 గంటలకు విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు రోడ్‌షో నిర్వహిస్తారు. ఈ మేరకు ప్రధాని పర్యటన షెడ్యూల్, కార్యక్రమ నిర్వాహకుల వివరాల్ని భాజపా బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

## పెద్దిరెడ్డి ప్రమేయంతో వైకాపా గూండాల దాడి పూర్వ జడ్జి రామకృష్ణ ఆరోపణ

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కక్షగట్టి తన ఇంటిపై దాడికి వైకాపా గూండాలను పురికొల్పారని అన్నమయ్య జిల్లా బి.కొత్తకోటకు చెందిన పూర్వ జడ్జి ఎస్.రామకృష్ణ ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెద్దిరెడ్డి కుటుంబీకుల అవినీతి, అక్రమాలను బయటపెడుతున్నానన్న అక్కసుతోనే తనపై దాడి చేస్తున్నారని, భయాందోళనల మధ్య జీవించాల్సి వస్తోందని వాపోయారు. క్రిమినల్ కేసు పెట్టాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథరెడ్డిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో తాను గతంలో ఫిర్యాదునిచ్చినా కేసు నమోదు చేయలేదని.. దీంతో జిల్లా ఎస్పీని ఆశ్రయించానని తెలిపారు. ఈ విషయంలో తనపై కోపం పెంచుకున్న పెద్దిరెడ్డి కుటుంబీకులు ప్రస్తుతం తన ఇంటిపై దాడి చేయించినట్లు కన్పిస్తోందని అన్నారు. రామకృష్ణ మంగళవారం రాత్రి ఇంటి మిద్దెపై నిద్రిస్తున్నప్పుడు కింద పెద్దఎత్తున శబ్దాలు వినిపించాయి. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అరుస్తూ అంతస్తు కిటికీ, కారు అద్దాలను ధ్వంసం చేశారు. కిటికీ దగ్గర యాసిడ్ పోసిన గుర్తులున్నాయి. తనతోపాటు కుటుంబీకులను చంపడానికి యాసిడ్ తెచ్చారని రామకృష్ణ అనుమానిస్తున్నారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ సూర్యనారాయణ తెలిపారు.

## కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కారును గద్దె దింపేవరకు కార్మికలోకం విశ్రమించవద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ పిలుపునిచ్చారు.




అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కారును గద్దె దింపేవరకు కార్మికలోకం విశ్రమించవద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సంఘటిత, అసంఘటిత కార్మికులు హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ కార్యాలయం నుంచి నారాయణగూడ ఫ్లైఓవర్ కూడలి వరకు, అక్కడి నుంచి తిరిగి కార్యాలయం వరకు ఎర్రజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారని.. 40 చట్టాలను నాలుగు కోడ్‌లుగా౦. అరెస్టు చేస్తే రేవంత్ ప్రతిష్ఠ ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అనేక పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారని.. 40 చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేశారన్నారు. భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చారని చెప్పారు. అరెస్టు చేస్తే రేవంత్ ప్రతిష్ఠ మరింత పెరిగి.. మోదీ ప్రతిష్ఠ దిగజారుతుందని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజలు, కార్మికులు తమలోని ఆగ్రహాన్ని, నిరసనను ఎన్నికల సమయంలో ఓటు హక్కు రూపంలో చూపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్‌పాషా, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ఎస్.బాలరాజ్, ఉజ్జిని రత్నాకర్‌రావు, ఈ.టి.నరసింహ, కె.శ్రీనివాస్, పల్లె నరసింహ, కమతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ అజీజ్‌పాషా, పార్టీ, అనుబంధ సంఘాల నాయకులు ఎస్.బాలరాజ్, ఉజ్జిని రత్నాకర్‌రావు, ఈ.టి.నరసింహ, కె.శ్రీనివాస్, పల్లె నరసింహ, కమతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిషేధం

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) 48 గంటల పాటు నిషేధం విధించింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం రాత్రి 8 గంటల వరకు అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడకూడదని పేర్కొంది. ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని నిర్దేశించింది. గతంలో కూడా కేసీఆర్ ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా వ్యాఖ్యలు చేశారని వివరించింది. “2019, 2023లలో కూడా ఉల్లంఘించిన మీదట నియమావళిని పాటించాలని ఆయనకు సూచనలు, సలహాల ఉత్తర్వులు జారీ చేశాం. ఈ ఏడాది ఏప్రిల్‌లో కూడా కేసీఆర్ అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ఆయన తాజాగా నిందాపూర్వక వ్యాఖ్యలు, దూషణల ద్వారా నియమావళి ఉల్లంఘించినట్లు గుర్తించాం. అందుకే ఆయన నిర్వహించే ఎన్నికల ప్రచారంపై 48 గంటలపాటు నిషేధం విధించాం” అని ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్సు యాత్ర వద్దకు చేరుకొని ఉత్తర్వులను అందజేశారు. వాటిని స్వీకరించిన కేసీఆర్.. ఎన్నికల సంఘం సూచించిన విధంగా బుధవారం రాత్రి 8 గంటల లోపే తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం స్థానికంగా మహబూబాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని భారాస ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. తర్వాత ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు.

నా వ్యాఖ్యలకు కాంగ్రెస్ వక్రభాష్యం చెప్పింది: కేసీఆర్

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఏప్రిల్ 5న సిరిసిల్లలో కేసీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో తమ పార్టీపై, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షుడు జి.నిరంజన్ మరుసటి రోజు ఈసీకి ఫిర్యాదు చేశారు. దానిపై నివేదిక పంపాల్సిందిగా ఎన్నికల సంఘం తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారిని ఆదేశించింది. అదే నెల 10న ఆయన నివేదిక పంపారు. దానిని అధ్యయనం చేసిన మీదట 18వ తేదీలోగా వివరణ ఇవ్వాల్సిందిగా కేసీఆర్‌కు ఈసీ నోటీసు జారీ చేసింది. వారం సమయం కావాలని ఆయన కోరడంతో 24 వరకు గడువు ఇచ్చింది. ఆ మేరకు 23న రాత్రి కేసీఆర్ సమాధానం పంపారు. ‘సిరిసిల్లలో ఎన్నికల వ్యవహారాల బాధ్యులైన అధికారులు తెలుగు వారు కాదు. తెలుగు మాండలికాన్ని అర్థం చేసుకోలేరు. నా విలేకరుల సమావేశంలోని కొన్ని వ్యాఖ్యలను తీసుకుని కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. నా వ్యాఖ్యలకు ఇంగ్లిషు తర్జుమా సక్రమంగా లేకపోవటమే కాకుండా వక్రభాష్యం చెప్పింది’ అని తెలిపారు. ‘అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైంది. వ్యక్తిగతంగా నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు. కాంగ్రెస్ పార్టీ విధానాలు, పథకాలపై నేను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నా’ అని కేసీఆర్ తన లేఖలో వివరించారని ఈసీ పేర్కొంది. మరోవైపు ఈసీ ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం జమ్మికుంటలో నిర్వహించాల్సిన బస్సు యాత్ర, రోడ్‌షోను కేసీఆర్ రద్దు చేశారు.

# తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలి

## సీఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి సవాల్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

పదేళ్ల యూపీఏ హయాంలో, తొమ్మిదిన్నరేళ్ల ఎన్డీయే ప్రభుత్వ హయాంలో తెలంగాణ అభివృద్ధికి ఏం చేశారన్న అంశంపై చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. ప్రెస్ క్లబ్ లేదా అమరవీరుల స్తూపం లేదంటే భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు చర్చకు రావాలన్నారు. సీఎం తన నెత్తిపై ‘గాడిద గుడ్డు’ బొమ్మ పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీన్ని ప్రజలు నమ్మరని అన్నారు. బహుశా ప్రజలకు తాను ఇచ్చేది ‘గాడిద గుడ్డు’ మాత్రమేనని ఇలా చేస్తున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారని, చేసిన, చేయబోయే పనుల గురించి చెప్పడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నిజస్వరూపాన్ని తెలంగాణ ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. బుధవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డితో కలసి కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పై రోజురోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తామని మొదట రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఇప్పుడు తన కాళ్ల కింద భూమి కదిలిపోతుండటంతో ఏం చేయాలో తెలియక రోజుకొకలా మాట్లాడుతున్నారని విమర్శించారు. గుజరాత్ పెత్తనానికి, తెలంగాణ పౌరుషానికి పోటీ అని ఆయన అంటున్నారని.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ భాజపా పౌరుషం చాలని చెప్పారు. రేవంత్‌రెడ్డి ఏరోజైనా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయన ఉద్యమానికి వ్యతిరేకంగా మాట్లాడారన్నారు. కాంగ్రెస్ పార్టీది ఇటలీ డీఎన్‌ఏ అని.. అది ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని విమర్శించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డిలను చూసి కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు గెలిపించలేదని.. కేసీఆర్‌పై కోపంతో, భారాస కుటుంబ పాలన, అవినీతి కారణంగానే హస్తం పార్టీని గెలిపించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరుతో వసూళ్లు చేసి.. దిల్లీకి సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ ఫేక్ వీడియోలు సృష్టించింది కాంగ్రెస్ పార్టీయేనని, దీనికి సీఎం పూర్తి బాధ్యత వహించాలన్నారు. మార్ఫింగ్ వీడియోలు సృష్టించినవారు జైలు ఊచలు లెక్కపెట్టక తప్పదని హెచ్చరించారు. రిజర్వేషన్లను రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ అబద్ధాలు చెబుతుండగా.. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం చేస్తారని భారాస తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. భాజపాకు తెలంగాణ ప్రజలే రక్షణ కవచమని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాంగ్రెస్, భారాసలను పాతరేయడం ఖాయమన్నారు. ప్రధాని మోదీని తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ రాజ్యాంగం కావాలో.. అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అనుసరించే మోదీ పాలన కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన భారాస కార్పొరేటర్ కల్పన, ఇతర నేతలు భాజపాలో చేరారు.

# 12 స్థానాలు ఖాయం... శ్రమిస్తే ఇంకా ఎక్కువే

## భాజపా ముఖ్య నేతలతో అమిత్‌షా

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

ప్రతి అవకాశాన్ని అనుకూలంగా మలచుకుని అత్యధిక స్థానాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని భాజపా అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా భాజపా నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రచార సమయాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం 12 లోక్‌సభ స్థానాలు గెలిచేందుకు సానుకూలత ఉందని పార్టీ శ్రేణులు శ్రమిస్తే అంతకంటే ఎక్కువ వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించినట్లు తెలిసింది. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనేతలతో ఆయన సమావేశమయ్యారు. ప్రధాన నేతలు జి.కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, మురళీధర్‌రావు, సునీల్‌బన్సల్, చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు, 17 లోక్‌సభ స్థానాల కన్వీనర్లు, పార్లమెంట్ ప్రభారీలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా తాజా పరిస్థితిని అమిత్‌షా సమీక్షించారు. “కేంద్ర పథకాల లబ్ధిదారులను ఒకటి కంటే ఎక్కువ సార్లు కలిసి మాట్లాడాలి. ప్రతి ఓటరూ లక్ష్యంగా సూక్ష్మ ప్రణాళికతో ముందుకు సాగండి. రానున్న వారం, పది రోజులు అత్యంత కీలకం. అంతా కష్టపడి పనిచేయాలి. అసెంబ్లీ ఎన్నికలతో వచ్చిన సానుకూల పరిస్థితులను ముందుకు తీసుకెళ్లి అత్యధిక స్థానాలు దక్కించుకునేందుకు కృషి చేయండి. ప్రధానంగా యువత నుంచి సానుకూల స్పందన ఉంది.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రతి ఓటరును పార్టీ తరఫున బాధ్యులు కలవడమే ఈ ఎన్నికల్లో కీలకాంశం” అని



ఉద్బోధించారు. ఇంటింటికి భాజపా కార్యక్రమం అమలుపై ఆయన చర్చించారు. క్షేత్ర స్థాయిలోని బూత్ కమిటీల పనితీరుపై ఆరా తీశారు. ప్రధానిగా మరోసారి నరేంద్రమోదీ అవసరం అనే అంశాన్ని ప్రజల్లోకి బాగా తీసుకెళ్లాలన్నారు. రామమందిరం నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు వంటి అంశాలకు ప్రజల నుంచి బలమైన మద్దతు ఉందని వాటిని ప్రముఖంగా ప్రస్తావించాలన్నారు. ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన రాజ్యాంగసవరణ, రిజర్వేషన్ల రద్దు వంటి అంశాలకు సంబంధించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలన్నారు.

విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్







## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన సరితమ్మ

## జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ..



అక్షర విజేత గద్వాల బ్యూరో:
గద్వాల పట్టణంలోని నోబుల్ హైస్కూల్ నందు అభ్యసించిన పదవ తరగతి విద్యార్థులు 2024 సంవత్సరం ఫలితాలలో విక్షిత 10/10,మనోజ్ఞ 10/10,గాయత్రి 9.7, జస్వంత్ 9.7, పవన్ కుమార్ 9.2, శృతిప్రియ 9.0, చెన్నమిరెడ్డి 9.0 పాయింట్లతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో అభినందించారు... అనంతరం సరితమ్మ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు మొదటి మెట్టుగా భావించి,ఉన్నత చదువులో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి తమ తల్లిదండ్రులకు,మన ప్రాంతానికి మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు... కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కరస్పడెంట్ శ్రీనివాస్ రెడ్డి, జయ,శ్రీదేవి,శామల,కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నాగశంకర్,గోవింద్ తదితరులు ఉన్నారు

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల బ్యూరో:
తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలను విడుదల చేయడం జరిగింది. గద్వాల నియోజకవర్గంలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చెప్పారు ఇంటర్ మీడియట్ దశ మీ జీవితంలో మలుపు తిరిగే దశ మంచి మార్గం వైపుగా వెళ్ళాలి చెడు వ్యసనాలకు బానిసలూ కాకుండా జీవితంలో ఒక లక్ష్యం నిర్ణహించుకొని లక్ష్యం సాదించే దిశగా భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదిగేవిధంగా నిర్ణయం తీసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొనే విదంగా ఉన్నతమైన చదువులు చదివి గద్వాల ప్రాంతానికి, మీ గ్రామానికి, మీ తల్లిదండ్రులకు, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.

## శ్రామికులు లేని దేశం దేశమే కాదు ప్రపంచ శ్రామికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సరితమ్మ

## జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య...



అక్షర విజేత గద్వాల బ్యూరో:
ప్రపంచ శ్రామికుల దినోత్సవం
ఎంతో మంది శ్రామికుల చేతులు కలవకుండా ఏ పారిశ్రామికవేత్త విజయం సాధించలేదని. ప్రతి పారిశ్రామికవేత్త విజయం వెనుక వేల మంది ఉద్యోగ, కార్మికుల కృషి ఉంటుందని.అందుకు గుర్తింపుగా మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటారు. ప్రపంచంలో శ్రామికులు లేకుంటే ఏ వ్యాపారవేత్త లేదు. శ్రామికులు లేని దేశం.. దేశమే కాదు. శ్రామికులను తప్పకుండా గౌరవించుకోవాలని ప్రపంచ కార్మిక ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలుపుతూ.

# ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అమ్మగూడెం గ్రామం మధు ఖాన్ సుగర్ ఫ్యాక్టరీ ఆర్థిక నష్టంలో నడుస్తుంది అని నామ కృష్ణయ్య తెలిపారు





అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాజేశ్వర పురం గ్రామంలో మధు ఖాన్ షుగర్ ఫ్యాక్టరీ ఆర్థికంగా నష్టములో నడుస్తుంది అని మాజీ ఎంపీ %ఎ ఎ ఎ% నామ నాగేశ్వరరావు తమ్ముడు నామా కృష్ణయ్య మాట్లాడుతూ ఈ షుగర్ ఇండస్ట్రీ గురించి చెప్పాలంటే ఇంతకుముందు ఆంధ్ర తెలంగాణలో 49 షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నాయి ఒక్క అప్పుడు లాస్ట్ ఇయర్ లో 12 నడిచినవి ఈ సంవత్సరం 11 నడుస్తున్నాయి
వీటి అంతటికి కారణం నీళ్లు లేకపోవడం
అదేవిధంగా కొంత సెంట్రల్ గవర్నమెంట్ నుంచి స్టేట్ గవర్నమెంట్ నుంచి కూడా
ప్రోత్సాహం ఉంటే ఈ ఇండస్ట్రీ
ముందుకు తీసుకెళ్లటానికి
మేము ప్రయత్నిస్తున్నాం అంతే మేము కూడా మా అన్నయ్య నా మా నాగేశ్వరావు నేను. మేము ఒక రైతు కుటుంబం నుంచి వచ్చినాము
మాది బలపాల అక్కడి నుంచి ఇక్కడ కు ఒక రైతు కుటుంబముగా వచ్చి ఒక రైతు గా ఇండస్ట్రీ ని
నిలబెట్టాలని ఉద్దేశంతో ఎన్ని ఇబ్బందులు ఎన్ని అడ్డంకులు ఉన్న మా ప్రయత్నం మేము చేస్తున్నాము
అదేవిధంగా ఫ్యూచర్లో కూడా
మా రైతు సోదరులందరికీ కూడా
మమ్మల్ని ఈ ఇండస్ట్రీని దృష్టిలో పెట్టుకొని దీనిని ముందుకు తీసుకెళ్లాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన అన్నారు.

# రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

### ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మనసున్న నాయకుడు

### కరోనా సమయంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి రమేష్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కావలి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం కావలి రమేష్ కుమార్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి మనసున్న నాయకుడని ఆయనను కొనియాడారు. పేద ప్రజలను ఆదుకోవడంలో ఆయనకు ఎవరు సాటి లేరని అన్నారు. కరోనా సమయంలో ఆపన్న హస్తం అందించిన గొప్ప మనసున్న నాయకుడని అన్నారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రంజిత్ రెడ్డి గెలిచిన అనంతరం కేంద్ర క్యాబినెట్ లో మంత్రి కావడం పక్కా అని, చేవెళ్ల ఎంపీ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రంజిత్ రెడ్డిని గెలిపిస్తే వికారాబాద్ జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్, కేంద్రమంత్రి ఉండడంతో వికారాబాద్ జిల్లా ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలు అర్థం చేసుకొని డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని అన్నారు.

# కాగజ్ నగర్ లో మే డే ఉత్సవాలు





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ పట్టణంలో బుధవారం ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లు ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్తమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కుశనరాజన్న, పట్టణ కార్యదర్ని ముంజమనంద్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోట శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## ఆగ్రో చైర్మన్ కు జూకల్ కోఆర్డినేటర్ గా నియమించిన సీఎం..



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో 12కు పైగా లోకసభ స్థానాలను అస్తగతం చేసుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి , నియోజకవర్గాల వారీగా చురుకైన నాయకులను కోఆర్డినేటర్ గా నియమిస్తున్నారు. దీంట్లో భాగంగా బాన్స్వాడ పట్టణానికి చెందిన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ జూకల్ నియోజకవర్గానికి కోఆర్డినేటర్ గా నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు కాసుల బాలరాజ్ జూకల్ నియోజకవర్గంలో మఖం వేసి జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షట్కర్ విజయానికి ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని సాగిస్తున్నారు. తన ప్రచారం వినూత్నంగా సాగుతుంది. ప్రచారం చేస్తూ హోటల్ లోకి వెళ్లి చపాతీలు చేయడం, మంగలి షాపులకు వెళ్లి కటింగ్ చేయడమంటే ప్రచారంలో కార్యక్రమాలు చేస్తూ ప్రజల్ని ఆకర్షించుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష షట్కర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో వెల్లడించారు. తన ప్రచారానికి జూకల్ నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన వెల్లడించారు.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి.



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్ షేట్కార్ %ఆ% అసెంబ్లీ ఇంచార్జ శ్రీమతి శశికళ యాదవ రెడ్డి.బుధవారం నాడు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నెమలి మెట్ గ్రామంలో శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎలా అయితే ప్రతి మనిషికి అందుతున్నాయో మీరు గమనించాలని అన్నారు , నన్ను ఎలా అయితే నమ్మకం తో గెలిపించారో అలాగే మన పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ కి అధిక మెజారిటీ ఇవ్వాలని అన్నారు , ఇతర పార్టీ లు మభ్యపెట్టడానికి ప్రయతీస్తారని మీరు జాగ్రతగా ఉండాలని అన్నారు.నాయకులు , కార్యకర్తలు ప్రతి గడపాకి వెళ్లి రాహుల్ గాంధీ ప్రవేశ పెట్టిన 6 న్యాయలు గురించి వివరంగా చెప్పాలని అన్నారు , ప్రతి ఒక్కరూ కష్ట పడితె విజయం మనదే అన్నారుకార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ శ్రీమతి శశికళ యాదవ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాకేష్ షేట్కార్ , యూత్ నాయకులు సాగర్ షెట్కార్ , మాజీ ఎంపీటీసీ పందరీ రెడ్డి ,మాజీ పార్లమెంటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ పటేల్ , మండల అధ్యక్షుడు తహెర్ ,నాయకులు రమేష్ చౌహన్ , నెహ్రూ , మూఢ సాయిలు ,యూత్ కాంగ్రెస్ శ్రీకాంత్ రెడ్డి , ప్రకాష్ రాథోడ్ గార్లు మరియు మండల మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షల్లో జడ్పీ హెచ్ఎస్ ఉపేర్ ప్రభంజనం



అక్షర విజేత ధరూర్
పదవ తరగతి పరీక్షలో జడ్పిహెచ్ఎస ఉపేర్ పాఠశాలలో మొత్తం విద్యార్థులు 113 అందులో బాలురు 43 బాలికలు 73 మొత్తం ఫలితాలలో 64 మంది ఉత్తీర్ణులు అయినారు అందులో బాలురు 22 మంది బాలికలు 42 ఉత్తీర్ణ కావడం జరిగింది 1 జి పల్లవి 9.0 2 ఎం శ్రావణి 9.0 3 బి కృష్ణవేణి 8.2 ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు అభినందజయం జరిగింది



# ఘనంగా మేడే, కార్మికుల ర్యాలీ....



అక్షర విజేత: మరికల్/ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మేడే ఉత్సవ కార్యక్రమాలను వివిధ సంఘాల నాయకులు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.బుధవారం మరికల్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పక్కన మేడే ఉత్సవాలను పురస్కరించుకొని జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మేస్త్రి సంఘం అధ్యక్షులు సురిటి గోపి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ టి యు సి పేట జిల్లా ఉపాధ్యక్షులు పి.వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నో కార్మిక చట్టాలను రద్దు పరచిన ఘనత నరేంద్ర మోడీకే దక్కిందని ఆయన గుర్తు చేశారు. కావున మన చట్టాలు మనకు వర్తింపజేసే వరకు పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఓ బి సి వర్గీకరణ రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నతమవుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాలరాసే యువచనలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. అందుకు మన రాజ్యాంగాన్ని మనము కాపాడుకునే బాధ్యత ప్రతి కార్మికునికి ప్రతి ప్రజలకు ప్రతి యువకునికి మహిళలకు ఉందని ఆయన గుర్తు చేశారు. అనంతరం మే డే ను పురస్కరించుకొని సీట్ల పంపిణీ కార్యక్రమాన్ని మేస్త్రి సంఘం అధ్యక్షులు సురిటి గోపి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కురుమన్న సభ్యులు నర్సింలు, ఆంజనేయులు ,రాజు, వెంకటన్న, యాదయ్య, శేఖర్, తిరుపతయ్య,హమాలి సంఘం, రిక్షా కార్మికులు, పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి లో మరికల్ విద్యార్థుల విజయ దుంబిక...




అక్షర విజేత: మరికల్/ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ప్రతిభ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రణతి, శృతి ఇద్దరికీ 10/10 వచ్చాయి. ప్లీస్ ఏంజెల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే. స్పందన 9.5 జీపీఏ సాధించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కే.రాకేష్ 10/10 సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు సంగీత,కావ్య 9.3జీపీఏ సాధించారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కే.రాకేష్ 10/10 సాధించారు. జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు సంగీత,కావ్య 9.3జీపీఏ సాధించారు. కేజీబీవీ విద్యార్థులు కే.ప్రణతి, కే.నందిని,పి.ఉమాలకు 9.8 జీపీఏ సాధించారు. శ్రీ భారతి పాఠశాల విద్యార్థులు,జై ప్రణవి, ఎస్ మహేశ్వర్ రెడ్డి, పి.వెంకటేశ్వర్ రెడ్డి, ఈ ముగ్గురు విద్యార్థులు 10/10 జిపిఎస్ సాధించారు, ఈ కార్యక్రమంలో,ప్రతిభ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ హన్మంత్ రెడ్డి,కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ప్లీస్ ఏంజెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రఘుజీవన్,శ్రీ భారతి ప్రధానోపాధ్యాయులు,సంతోష్ కుమార్,ఉపాధ్యాయ బృందయ బృందానికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు,మరికల్ గ్రామ పెద్దలు,యువకులు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,ప్రతిభ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ హన్మంత్ రెడ్డి,కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ప్లీస్ ఏంజెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రఘుజీవన్,శ్రీ భారతి ప్రధానోపాధ్యాయులు,సంతోష్ కుమార్,ఉపాధ్యాయ బృందయ బృందానికి విద్యార్థులకు, తల్లిదండ్రులకు,మరికల్ గ్రామ పెద్దలు,యువకులు శు భాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణిలో నూతన బొగ్గు గనులను ప్రారంభించాలి

## ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
సింగరేణిలో నూతన బొగ్గు గనులు ప్రారంభించాలని ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు,138మేడే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వాల్ గోలేటి ఎక్సరోడ్లో జెండాను సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షుడు అరికిల్ల స్వామి నంబలలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దుర్గం వెంకటేష్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు అలాగే సింగరేణిలో రోజురోజుకి ఎండ తీవ్రత ఎక్కువ ఉందని కావున కార్మికుల పని వేళలను వెంటలే మార్చాలని యాజమాన్యాన్ని కోరారు ఉత్పత్తి సాధించిన కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు,కార్మిక పిల్లలకు సిబి ఎస్ ఈ సిలబస్ స్కూల్ ను ప్రారంభించాలని సింగరేణిలో లాభాల వాటాను ప్రకటించాలని కాంట్రాక్టు కార్మికులకు జీవో నెం 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఖాళీగా ఉన్న క్వాటర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశార గతంలో సమ్మె చేసినప్పుడు ఒప్పందాన్ని అమలు చేయాలని అన్నారు

అమెరికా నగరం 'హే'మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్టు మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన ఎనిమిది గంటల పరిధినంకై కదం తొక్కిన కార్మికులు పెట్టుబడిదారులు,వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకుల కాలుపులో చనిపోయిన వారి రక్తం తలసి ఎగిరిసిన ఎర్రజెండే మేడే అని అన్నారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో పౌర ప్రజాసౌమ్య పాలన అంతమైందని పెట్టుబడిదారీ విధానం కొనసాగుతుందని కార్మిక వర్గం దిశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా నాలుగు కోడ్ లను తెచ్చిందని అన్నారు పెన్షన్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హమాలి ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తేవాలని,భవన నిర్మాణ కార్మికుల మరణానికి 10 లక్షల చెల్లించాలని ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికులను ఆర్టీసీలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను పర్మనెంట్ చేయాలని సింగరేణిలో గుర్తింపు పత్రం ఇవ్వాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ ఉద్యోగుల సిసిఎస్ డబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం కార్మికులకు 26,000 కనీస వేతనం చెల్లించాలని తగ్గించాలని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని బ్యాంకులను కుదించారదని, గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పెండింగ్లో ఉన్న జీతాలను చెల్లించాలని,అన్ని రకాల కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఉపాధి హామీ కార్మికులకు 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు జిల్లాలోని కార్మికులు కర్షకులు అందరూ మేరే ఉత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శంకర్ డ్రైవర్లు మనోహర్ పాపయ్య,నాయకులు ఎం.సతీష్ కృష్ణ,సంతోష్ వేముర్ల స్వామి రాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన మెహ్రీన్ సుల్తానా

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.

అక్షర విజేత :-
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని తన నివాసంలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో 1000 మార్కులకు 993



మార్కులతో స్టేట్ 1%ర% ర్యాంక్ సాదించిన మెహ్రీన్ సుల్తానా తండ్రి మహమ్మద్ సుజాయత్ అలీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన మెహ్రీన్ సుల్తాను ను అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

# ఏఐటియుసి ఆధ్వర్యం లో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.



అక్షర విజేత: చింతలపూడి
ఏలూరు జిల్లా చింతలపూడిలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే సందర్భంగా) ఏఐటీయూసీ ఏరియా ప్రెసిడెంట్ తొర్లపాటి బాబు జిల్లా సెక్రటరీ కంకిపాటి బుచ్చి బాబు మరియు హమాలీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు ఆధ్వర్యంలో జడ్జి సి.మధు బాబు ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేసి కార్మిక చట్టాల గురించి వివరించి కార్మికులను చులకన భావంతో చూడరాదని వారిని వ్యక్తిగా గౌరవించాలని అలాగే కులవృత్తుల ను చులకనగా చూడరాదని, కార్మికులను వ్యక్తులుగా గౌరవించే విధంగా ప్రతి ఒక్కరూ వుండాలని తెలుపుతూ మండల న్యాయ సేవల కమిటీ, చింతలపూడి ద్వారా ఉచిత న్యాయ ము, న్యాయ సలహాలు ఇవ్వబడునని, ఏ ఒక్కరూ అన్యాయానికి గురి కాకూడదని అన్యాయానికి గురయిన వారు న్యాయ సేవల కమిటీ ని సంప్రదించి న్యాయం,సహాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం జిబిజి రోడ్ లోని పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద సీనియర్ ముఠా నాయకులు వెంకటేశ్వరరావు ఫైర్ స్టేషన్ సెంటర్ నందు మండల ముఠా వర్కర్స్ సీనియర్ నాయకులు భద్రం ఏఐటీయూసీ జండాలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ ఆఫీస్ ముందు సిపిఐ జెండాను పట్టణ కార్యదర్శి ఎస్కె జానీ ఆఫీస్ పై సిపిఐ జెండాను ఎస్కె కాలేషా ఆవిష్కరించారు .ఇందులో న్యాయవాదులు, ఏమ్ డి అక్బరు అలీ పాల్గొన్నారు. మరియు భవన నిర్మాణ కార్మిక సంఘ ప్రెసిడెంట్ ఇమ్మనుయేలు ఆధ్వర్యములో కోర్టు దగ్గరలో మే డే జండా జడ్జి మధు బాబు ఎగురవేసి కార్మిక చట్టాల గురించి వివరించారు. ఇందులో ఎ పిపి సామయ్య కార్మికులు పాల్గొన్నారు. చింతలపూడి మండలంలో ఎర్రగుంటపల్లి ఆఫీస్ వద్ద సిపిఐ జెండాను శ్రీరామా చారి గణిజెర్లలో డోలా ప్రసన్న పాత చింతలపూడిలో బోడా వజ్రం రేచర్లలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య ఎండపల్లి లో ఎస్కె మస్తాన్ సిపిఐ జండాలను రాఘవపురం సెంటర్ నందు ఏ ఐ టి యు సి పథకాన్ని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గంధం అంజమ్మ జెండాల ఆవిష్కరించగా సిపిఐ ఆఫీస్ నందు కంచర్ల గురవయ్య అధ్యక్షతన మీటింగ్ జరిగింది .ఈ ర్యాలీ మీటింగ్ నందు ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు తొర్లపాటి బాబు రైతు సంఘం కార్యదర్శి దంతా కృష్ణ అధ్యక్షులు ఎస్కె కాలేశా సిపిఐ మండల కమిటీ సభ్యులు ముల్లగిరి నాగేశ్వరావు ముల్ల గిరి అలెగ్జాండర్ పారిశుద్ధ కార్మికులు వెలగాడు అనురాధ బి రాజేష్ ఒడిత్య బాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు చర్యలు

## జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహల్ శర్మ అన్నారు.బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్ లో పాల్గొని స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అవసరమని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలతో పాటు వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు ఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఎం రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ అనిత పాల్గొన్నారు

విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్






# వేములవాడలో అంతర్జాతీయ “మే “డే” వేడుకలు




అక్షర విజేత వేములవాడ :
వేములవాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు బుధవారం నిర్వహించారు.
ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ముందుగా కార్మిక లోకానికి మేడే శుభాకాం క్షలు తెలియజేశారు.
ట్రేడ్ యూనియర్ ఏర్పడ టంతో కార్మికుల్లో నూతన చైతన్యం పెరిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికులు, నేతలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తేనే మన సమస్యలకు పరిష్కారం 6 గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ మోసం

### ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జాంబాపూర్ తండా లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేసిందని, మన సమస్యలు పరిష్కారం అవ్వాలంటే బి ఆర్ ఎస్ పార్టీ గెలవాలన్నారు. మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందాం అని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిత అనంతయ్య, నాయకులు అనంతయ్య, చందర్, శ్రీనివాస్, గోవర్ధన్, రవి, హన్మంతు,యాదయ్య,శివయ్య, బోవయ్య, రాంచందర్, %ూ%. రఘుపతి, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, యాదయ్య, రవి, రవి, రాంచందర్, చంద్రయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి మూగజీవాల ప్రాణాలకు ముప్పు

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎలాంటి రక్షణ వలయులు లేకుండా తగు జాగ్రత్తలు పాటించకుండా పంట పొలాల్లో అతి తక్కువ ఎత్తులో నియంత్రికలు, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయటం వలన



మూగజీవాలు తరసు విద్యు షాకుగురైప్రాణాలుకోల్పోతున్నట్లు బాదిత రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాచకొండ నాగేశ్వరావు పొలంలోమేతకువెళ్లిన పాడి గేద విద్యుత్ షాక్ గురై ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన బుధవారంజరిగింది. ఇలా రూ.
లక్షల విలువచేసే పాడి గేదె మృతి చెందటం విద్యుత్ శాఖ నిర్లక్ష్యమేనని అందుకు తగు నష్టపరిహారం రైతుకు చెల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు తగు జాగ్రత్తలు తీసుకొని వాటి చుట్టి కంచ వంటి రక్షణ వలయాలు ఏర్పాటు చేస్తే కొంతమేరకు మూగజీవాల ప్రాణాలకు రక్షణ కల్పించిన వారు అవుతారని ప్రజలు కోరుతున్నారు

# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
కార్మికులు, కర్షకులు ఎదుర్కొంటోన్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి, కార్మికులకు న్యాయం చేస్తానని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చారు.మేడే సందర్భంగా వనపర్తిలోని రాజీవ్ చౌక్ లో భవన నిర్మాణం, ఆటో, హమాలీ,ఆటో



డ్రైవర్స్,స్ట్రీట్ వెండర్స్, రైతు కూలీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులు ఐక్యతతో ఉండాలని,తనను ఎంపీగా గెలిపిస్తే కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఓట్ల కోసం ఆరు గ్యారంటీల అమలు పేరుతో నిండా ముంచిన కాంగ్రెస్ ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులకు అధికారం రాగానే జనాలను మోసం చేసే పనిలో ఉన్నారన్నారని విమర్శించారు. ఆటో డ్రైవర్లకు రూ.12,000 ఆర్థిక సాయం ఇస్తానన్న హామీ అమలు కావడం లేదన్నారు.కాంగ్రెస్ హాయంలో కార్మికులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకంలేదన్నారు.
కాంగ్రెస్,బిజెపిలకు కార్మిక,కర్షక లోకం సమస్యలు పట్టవని విమర్శించారు. కార్మికుల కోసం ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించి, వారి ఆరోగ్యాన్ని కాపాడేలా కృషి చేసి, నిరంతరం పర్యవేక్షించే ఆరోగ్య వ్యవస్థను ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు.తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజల గొంతుగా ఉండి ప్రజా సమస్యలపై పార్లమెంటులో పోరాడుతానన్నారు.
మోదీ గ్యారంటీలతో పేదలకు ఒరిగేది ఏమీ లేదు.

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

మోదీ గ్యారెంటీలు వేల కోట్ల ప్రజాధనాన్ని అదానీ,అంబానీలకు కట్టబెట్టడానికి ఉపయోగపడుతుంది తప్ప, కార్మికులు,కర్షకులకు ఒరిగేది ఏమీ లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మోదీ పాలనలో పేదల బతుకులు ఛిద్రం అయ్యాయని అన్నారు.కార్మిక కర్షక లోకానికి మోడీ చేసింది ఏమీ లేదన్న ఆయన, బిజెపిని గెలిపిస్తే కార్మిక లోకం తీరని అన్యాయానికి గురవుతుందన్నారు.
కేసీఆర్ హయంలో కార్మికుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. వ్యవసాయ రంగంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానం ఉందన్నారు. కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో కార్మికులకు న్యాయం చేసిన పార్టీ భారాసను వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని,వరికి రూ.500 రూపాయల బోనస్ ఇస్తామన్న హామీ నెరవేరలేదన్నారు. పెన్షన్లు రూ.4,000 లకు పెంచుతామని, కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీలన్నీ అటకెక్కాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్,వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, నాయకులు వాకిటి శ్రీధర్,లక్ష్మయ్య, విజయ్ కుమార్,నందిమల్ల అశోక్, గద్దం మహేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాలకు మద్దతుగా ఎమ్మెల్యే సత్యం ప్రచారం

### చొప్పదండి మండలంను నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో ఉంచుతా

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని చాకుంట, వెదురుగట్ట, భూపాలపట్నం గ్రామాల్లో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజుల్లోపే ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని డబల్ ఇంజన్ సర్కార్ వల్ల మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గతంలో ఎమ్మెల్యేగా , ఎమ్మెల్సీగా సేవలందించి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన జగపతిరావు తనయుడిగా, చొప్పదండి నియోజకవర్గానికి చెందిన వ్యక్తిగా ఇక్కడినుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. రాబోవు రోజుల్లో గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు చొప్పదండి మండలాన్ని నియోజకవర్గంలోనే మొదటి స్థానంలో ఉంచుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పబ్లిక్ సెక్టర్ జట్టుకు ఎంపికై హాకీ పోటీల్లో తనదైన శైలిలో ఆడి బహుమతి సాధించిన. శనిగారపు క్రాంతి కిరణ్



అక్షర విజేత మందమర్రి
బుధవారంవాకర్స్ షేర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి కేకే పై గనిలో బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న క్రాంతి అథ్లెటిక్ పోటీలలో వివిధ విభాగాల్లో సత్తా చాటుతూ బహుమతులు సాధించి తను పుట్టిన మందమర్రి ఊరు పేరునీ దేశం మొత్తం చాటుతున్నారని అన్నారు.కోల్ ఇండియా లో జరగబోవు పోటీలకు కూడా ఎంపిక అయ్యారని ఇదే స్ఫూర్తితో కష్టపడుతూ మరెన్నో పథకాలు సాధిస్తూ ఉన్నత స్థితికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సప్లమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు మే2 లోగా ఫీజు చెల్లించాలి

## జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్ శంకర్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఇంటర్మీడియట్ సప్లీమెంటరీ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మే 2 తేదీలోగా పరీక్ష ఫీజు సంబంధిత కళాశాలలో చెల్లించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు, సబ్జెక్టు ఇంప్రూవ్ మెంట్ వ్రాసే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రికౌంటింగ్, రివెరిఫికేషన్ కు అప్లై చేసుకునే విద్యార్థులు మే 2 లోగా ఆన్లైన్ లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# హమాలీల సమస్యపై పోరాటం చేసిన ఐక్యవేదిక మేడే రోజున స్పందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి ధన్యవాదాలు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
గత వారంలో రోజులుగా గంజి దగ్గర ఉండే బజారు హమాలీలు తమ సమస్యలపై అఖిలపక్ష ఐక్యవేదికను సంప్రదించగా, రెండు రోజుల క్రితం వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను పత్రిక ముఖంగా ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్ కి విన్నవించడం జరిగింది. బుధవారం మేడే సందర్భంగా హమాలీలతో సమావేశమైన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యుల దగ్గరకు ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే రావడం జరిగింది. వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఆ సమస్యలపై వచ్చే నెల నాలుగు తర్వాత స్పందిస్తానని తెలపడం జరిగింది. హమాలీ సంఘం నాయకులు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, బొడ్డుపల్లి సతీష్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్లు బ్రహ్మాచారి, వెంకటేష్ తదితరులు మళ్లీ ఒకసారి ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలపై తీసుకువస్తామని చెప్పడం జరిగింది.



## కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం.

### పార్లమెంటు ఉమ్మడి కూటమి అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ తరుపున ముమ్మరంగా ఎన్నికల ప్రచారం .



అక్షరవిజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ప్రత్తిపాడు మండలంలోని చింతలూరు, రౌతు పాలెం గ్రామాల్లో జనసేన టిడిపి బిజెపి కూటమి పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, అసెంబ్లీ అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా, తరుపున ప్రజల వద్దకు వెళ్లి కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.అదే విందగా పార్లమెంటు అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ను గెలిపించుకుంటే విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు స్థాపిన, మౌలిక సదుపాయాలు కల్పన దిశగా అడుగులు వేస్తరని ఓటర్లను అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం శేషారావు,మండలఅధ్యక్షుడు రామకుర్తి కామేష్, కార్యదర్శి అమరది శివ, వీర మహిళ దళేజ్యోతి, నాని, ప్రదీప్,జన సైనికులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వీణాధరి ప్రభంజనం



అక్షరవిజేత,చొప్పదండి:
మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యంత ప్రతిభ కనబరిచారు. శనిగరపు హర్షవర్ధన్ 10 జిపిఏ సాధించగా, గొల్లపల్లి శ్రేయ 9.8 జిపిఏ, పొన్నాల అక్షయ 9.7 జిపిఏ మరియు జాగిరిపూజ, రంగు అభినయశ్రీ, బద్దెనపల్లి అభినయ లు 9.5 జిపిఏ, అలాగే గుర్రం అక్షయ 9.3 జిపిఏ, మేరుగు సాయి కళ్యాణ్ 9 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధన కోసం, ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే తమ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. అంతేకాకుండా, పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రులు అందించిన సహకారముతో ప్రతి సంవత్సరం అత్యున్నత ప్రమాణాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రతిఏటా అత్యున్నత ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## దాతలకు ధన్యవాదాలు - న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు.



అక్షర విజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి
గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిగ్నల్స్ దగ్గర బస్సులో ఆపే స్థలం అది. గద్వాల్ నుంచి కర్నూల్ కి వెళ్లాలన్న, ఐజకు వెళ్లాలన్న ఈ ప్రదేశం ప్రధాన కూడలి కావడంతో చాలామంది బస్సు ఎక్కేందుకు ఇక్కడికి వస్తుంటారు. అక్కడ ఎండలో నిడబడాల్సిన పరిస్థితి, కూర్చోవడానికి కూడా ఏమీ లేని పరిస్థితి ఉన్నది. దీనిని గమనించిన బీ ఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయాలని స్నేహితులకు తెలపడంతో వెంటనే స్పందించి ప్రయాణికులు కూర్చోవడానికి సిమెంట్ బెంచ్ ను ఏర్పాటు చేశారు దాతలు ఆర్.కె బిల్డర్స్, పెద్దపల్లి ప్రకాష్, నెంబర్ నరసింహ (3వ వార్డు). సిమెంట్ బెంచ్ ఏర్పాటుకు సహకరించిన దాతలకు బీ ఆర్ కే న్యూస్ రిపోర్టర్ రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. ఏదైనా సమస్య సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వస్తే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ దాతల కు తెలియపరచి దాతల సహకారంతో ఆ సమస్యను పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని తెలిపారు.

మాస్ ర్యాగింగ్ పంచులతో విరుచుకుబడిన చింతలపూడి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి సొంగ రోషన్ కుమార్

చింతలపూడి పట్టణంలో మోడల్ కాలనీ, మారుతి నగర్, కోవూరుగూడెంలో ఎన్నికల ప్రచారం
వైసిపి మేనిఫెస్టోలో కొత్త సీసాలో పాతసారలాగుంది.
అమ్మ ఒడి పేరు చెప్పి, నాన్న బుడ్డి పేరుతో డబ్బులు లాగుతున్నాడు జగన్మోహన్ రెడ్డి,
అమ్మఒడి నాన్న బుడ్డి జగన్మోహన్ రెడ్డి
పవన్ కళ్యాణ్ ని దత్తపుత్ర దత్తపుత్ర అంటాడు, మద్యపానం నిషేధం చేసిన తరువాతే ఓట్లు అడుగుతాన్నవ్ మందు పుత్ర మద్యపానం చేయకుండా ఓట్లు ఎలా అడుగుతున్నావు మద్యపానం పుత్ర,
ఏమైంది మందుపుత్ర నీ హామీ, చెల్లెమ్మలకు మద్యపానం నిషేధం ఎందుకు చేయలేదు జగన్మోహన్ రెడ్డి,
శవ రాజకీయాలు చేయమంటే చేస్తాడు జగన్మోహన్ రెడ్డి,
నాకు ఎందుకు ఓటు వెయ్యాలంటే గత పది సంవత్సరాలు గా ప్రజలకు సేవ చేసి ఓట్లు అడగడానికి వచ్చాను
మెగా డీఎస్సీ పేరుతో దగా మెగా డీఎస్సీ చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి
సిపిఎస్ రద్దు చేస్తా అన్నారు ఎందుకు చేయలేకపోయారు? ఎస్సీ కార్పొరేషన్ లో ఏమైనాయి,
25 ఎంపీ సీట్లు ఇస్తే ప్రత్యేక హెూదాగా కేంద్రం మెడలు వంచి, తీసుకొస్తామని హామీ ఇచ్చాడు, తానే మెడ ఉంచాడు
మూడు రాజధానులు ఏర్పాటు చేస్తానన్నాడు, కనీసం ఒక్కటైనా చేశారా ప్రజలు ఆలోచించండి,
అభివృద్ధి పాలనా కావాలా? అవినీతి పాలన కావాలా,?
సేవ చేసేవారు కావాలా?? అవినీతి చేసేవారు కావాలా??

## టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా శివంపేట మండలంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
శివంపేట మండలంలోనీ దంతాన్పల్లి, కొంతన్ పల్లి, మల్లుపల్లి, గుండ్లపల్లి, దొంతి, మద్దుంపూర్, గంగాయిపల్లి, శభాష్ పల్లి, పోతారం, తుపాకులపల్లి, పరికిబండ, గౌతజి గూడ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ బలపరిచిన అభ్యర్థి మాజీ కలెక్టర్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిని మెదక్ పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించి ఉమ్మడి మెదక్ జిల్లాలో కేసీఆర్ నాయకత్వాన్ని కి మళ్లీ పునర్ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్యే ఓటర్లను అభ్యర్థించారు. గత అసెంబ్లీ సమయంలో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, 6 గ్యారంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఆమె తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు పంటలు బాగా పండించారని, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రైతులు పంటలు ఎండిపోయి అగమ గోచారంలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. సరైన సమయంలో బోరుబావులకు విద్యుత్ సరఫరా రాక పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, బోరు మోటర్లు కాలిపోతున్నాయని, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని ఆమె అన్నారు. ఆరు గ్యారంటీలలో కొన్ని మాత్రమే అమలు చేసి ప్రజల్లో గందరగోళాన్ని నెలకొల్పిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేరని, గృహలక్ష్మి పేరుతో విద్యుత్ ఫ్రీ ఇస్తామని చెప్పి ఎలక్షన్ కోడ్ పేరుతో కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారని, 500 కే గ్యాస్ ఇస్తామని చెప్పి వెయ్యి రూపాయలు వసూలు చేస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు.అందుకే రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో కేసీఆర్ బలపరిచిన వెంకట్రామిరెడ్డిని గెలిపించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివంపేట ఎంపీపీ హరికృష్ణ, జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, శివంపేట మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలి.

### సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో వివిధ యూనియన్స్ సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లుకు వ్యతిరేకంగా,అవి రద్దయ్యే వరకు పోరాడాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికులకు కనీస వేతనం 26000 సాధించుకునే వరకు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటం చేస్తుందని, దీనికి కార్మికులు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సిఐటియు కార్మికులకు పిలుపునిస్తున్నదన్నారు. 1886 మే 1 నా చికాగో నగరంలోని హే మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికులు ప్రదర్శన చేస్తే ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ పోరాట ఫలితంమే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. 1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చిందని అన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు 138 ఏళ్ల క్రితం కార్మికులు సాధించిన సమరశీల పోరాటం ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ రోజు నుంచి మే డే కార్మికుల రోజుగా ఏర్పడిందన్నారు. ఈ పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలు అర్పించరాని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు. వాటిని నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించి కార్మికుల పోట్ట గొడుతుందని వారు తెలిపారు. కానీ కార్మిక చట్టాలను సవరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగం ముఖ్యంగా రైల్వేలు, ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు పార్లమెంటులో చట్టాలు చేస్తున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా ఈరోజు కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఈరోజు మేడే సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు. సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయలలో అసంఘటిత కార్మికులు , కింది స్థాయి కార్మికులతో మేడే రోజు కూడా వెట్టి చాకిరి చేస్తున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలో అనేక షోరూంలు, షాపులు కొనసాగుతున్నాయన్నారు. ఒకవేళ ఎవరితోనైనా కార్మికులతో పని చేయిస్తే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.లేదంటే వేతనం ఇవ్వాలని తెలిపారు. మే డే సెలవులు రద్దు చేస్తే దాని పునరుద్ధరణ కోసం సిఐటియు కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈరోజు ఎక్కడైనా షాపులు తెరచి ఉన్నట్లయితే లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని తెలిపారు. మేడే సాక్షిగా రేపు రాబోయే రోజుల్లో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని, అసంఘటిత కార్మికులు ఐక్యం కావాలని ఈ సందర్భంగా సిఐటియు పిలుపునిస్తుదాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ, రాములు, సురేష్, పుష్ప, శంకరయ్య, ఆంజనేయులు, నందు, భీమేష్, రిజ్వన, రమేష్, శుఖుర్, దాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలోజెండాఆవిష్కరణ

### కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్ గౌడ్



అక్షర విజేత కొండపాక
కార్మిక దినోత్సవం సందర్భంగా ఈ రోజు జాప్తినాచారం గ్రామంలో భవన్ కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో %దీచీఖూ% జెండా ఆవిష్కరణ చేసి,మేడే దినోత్సవని ఘనంగా నిర్వహించడం జరిగింది,దీని ముఖ్య అతిధిగా %×చీఖజ% సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ గారు, భావన కార్మిక జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రావడం జరిగింది, వారు మాట్లాడుతూ మేడే రోజు గురించి వివరంచడం జరిగింది,కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలు తెచ్చిన గత కేవలం కాంగ్రెస్ పార్టీ కె చెందుతుంది అని అన్నారు, అంబేద్కర్ కార్మికుల కోసం పార్టీ ఏర్పాటు చేసి కార్మికుల జీవితాలో వెలుగులు నింపింది అని అన్నారు, అన్ని రంగాల కార్మికులకు %×చీఖజ% తరుపున కార్మికులకు అని విధాలుగా అదుకుంటాము అని, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కార్మికులకు రావలసిన అన్ని బెడ్ ఫిట్స్ లను కార్మికులకు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు , ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ నిర్మాణ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం గౌడ్, గ్రామ యమ అనిల్ , తదితరులు పాల్గొన్నారు

విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్






## రైతు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామంలో రైతు ఐతరవేణి రాజేశం మంగళవారం రోజున వడదెబ్బ తగిలి మృతిచెందగా రైతు మృతి చెందిన సంఘటన ఎమ్మెల్యేకు తెలుపగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు అలాగే ఆర్నకొండ గ్రామానికి చెందిన బీడి కార్మికురాలు భోగ లత మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబంలో ఒకరిని కోల్పోవడం ఎంతో మనోవ్యధకు గురి చేస్తుందని కానీ మిగతా కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులతో పాటు మండల, జిల్లా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



అక్షర విజేత ఎర్రుపాలెం:
పెట్టుబడిదారీ వ్యవస్థ శ్రామిక వర్గం శ్రమ దోబిడి నుండి విముక్తి పొందిన మే ఒకటో తారీకున ప్రపంచ కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారు. ఎర్రుపాలెం మండల కేంద్రం రింగ్ సెంటర్లో ఐ ఎన్ టి యు సి మండలం ప్రధాన కార్యదర్శి దేవరకొండ సుధాకర్ రావు ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవన్ని పురస్కరించుకొని జెండఆవిష్కరణ చేసి స్వీట్లు పంచి మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుధాకర్ మాట్లాడుతూపోరాడిసాధించినఫలాలనుపాలకవర్గాలుకబళిస్తున్నాయని ఈ శ్రమ దోపిడి వ్యవస్థని అందరూవ్యతిరేకించి దాని కబంధహస్తాల నుంచి విముక్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మెట్టు కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంశెట్టిభాస్కరావు,కడియంశ్రీనివాసరావు,మీడియాఇన్చార్జిమల్లేలలక్ష్మణ రావు,బుర్రనారాయణ ,యూత్ నాయకులు సూరం శెట్టి రాజేష్, ఎస్.కె హుస్సేన్, వేములపల్లి వాసు, మిర్యాల నాగబాబు, చెట్ల శీను,కొలకంచి రమేష్, షేక్ లాలు, షేక్ జాన్ పేరా పంచాయతీ సిబ్బంది చిన్న,లక్ష్మికార్మికులుపాల్గొన్నారు

## 10వ తరగతి ఫలితాల్లో మెరిసిన కొండపాక ఆణిముత్యం-అభినందించిన అనంతుల ప్రశాంత్



అక్షర విజేత కొండపాక
కొండపాక గ్రామానికి చెందిన ఎర్రమైన సుధాకర్ కూతురు వైష్ణవి కొండపాక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి ఫలితాల్లో 10%ఊూ% సాధించింది. విషయం తెల్సిన అనంతుల ప్రశాంత్ 10,000/- రూపాయల నగదు బహుమానం తో పాటు వైష్ణవికి శాలువా తో చిరు సత్కారం చేయడం జరిగింది..
ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇలా ఉత్తమ మార్కులు సాధించడం కొండపాక గ్రామానికి గర్వకారణమని, ఇలాంటి విద్యార్థిని, విద్యార్థులకు తన సహకారం ఎల్లపుడు ఉంటుందని విషయం తెల్సిన అనంతుల ప్రశాంత్ 10,000/- రూపాయల నగదు బహుమానం తో పాటు వైష్ణవికి శాలువా తో చిరు సత్కారం చేయడం జరిగింది..
ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఇలా ఉత్తమ మార్కులు సాధించడం కొండపాక గ్రామానికి గర్వకారణమని, ఇలాంటి విద్యార్థిని, విద్యార్థులకు తన సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు....

## బీఆర్ఎస్ కే పట్టం కట్టాలి-ఎంపీపీ పాండుగౌడ్
## కెసిఆర్ దత్తత గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
కేవలం నాలుగు మాసాల పాలనలో తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో తెలిసిపోయిందని ఎంపీపీ పండు గౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం అన్నారు. బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మర్కుక్ మండలం మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామంలో మరియు గ్రామ ఉపాధి హామీ పథకం కార్యక్రమం వద్ద ప్రజలకు బిఆర్ఎస్ కరపత్రాలు పంచుతూ మంగళవారం రోజున పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఎంపీపీ పండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి కి అఖండమైన మెజారిటీని ఇచ్చి అద్వితీయమైన గెలుపును సొంతం చేసి ఢిల్లీకి పంపి మన గల్లీలో పనులను సులువుగా చేసుకోవడానికి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ తన రాజకీయ జీవితాన్ని మెదక్ ప్రజలకు అంకితం చేసే భావం కలిగి ఉన్నా వెంకటరామిరెడ్డిని గెలిపించాలని అన్నారు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందని ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కు ఓటు వేసి కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు డిల్లీ కేంద్రంగా పనిచేస్తాయని, కేసీఆర్ తెలంగాణ ప్రజల కేంద్రంగా పనిచేస్తారని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ నాచారం దేవాలయ చైర్మన్ హరి పంతులు,సిద్దిపేట జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మ్యకల కనకయ్య ముదిరాజ్, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, మాజీ వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్,మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి మాజీ ఎంపీటీసీ వెంకటయ్యయాదవ్ ,మాజీ ఉపసర్పంచ్ కనకయ్యయాదవ్ మాజీ ఎస్సీసీఎల్ అధ్యక్షులుగ్రీసు మల్లేశం, సినియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, పర్శరాములు, నర్సింహా రెడ్డి, జంగులు యాదవ్, కుంట యాదగిరి,,బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం సమాజహితమే పరమావధిగా కష్టించే కార్మిక సోదరులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- నేడు అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా కుత్బుల్లాపూర్ లోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ అమరవీరుల స్తూపం వద్ద టీఆరెఎస్ కెవి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర సమితి కార్మిక విభాగంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు మరియు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,ఎన్ ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో కలిసి జండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజు అని, అన్ని రంగాల్లో కార్మికులు ఎనలేని సేవలను అందిస్తున్నారని,కార్మిక సోదర సోదరీమణులకు అందరికీ వందనాలు తెలుపుతూ,మరోమారు కార్మిక సోదరులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్మిక సోదరుల అలుపెరగని శ్రమ వెలకట్టలేనిది. వారు చిందించే చెమటతోనే ఈ ప్రపంచం అంచెలంచెలుగా పైకి ఎదుగుతోందిఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్,కార్పొరేటర్లు ,కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, టీఆరెఎస్ కెవి నాయకులు ,కార్మిక సోదర సోదరీమణులు, తదితరులు అందరికీ వందనాలు తెలుపుతూ,మరోమారు కార్మిక సోదరులకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్మిక సోదరుల అలుపెరగని శ్రమ వెలకట్టలేనిది. వారు చిందించే చెమటతోనే ఈ ప్రపంచం అంచెలంచెలుగా పైకి ఎదుగుతోందిఈ కార్యక్రమంలో బౌరంపేట్ పాక్స్ చైర్మన్,కార్పొరేటర్లు ,కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, టీఆరెఎస్ కెవి నాయకులు ,కార్మిక సోదర సోదరీమణులు, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మేడే ఉత్సవాలు



అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ సి హెచ్ పి లో 138వ మే డే ఉత్సవాలను ఘనంగా ఫిట్ కార్యదర్శి హరీ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వేజ్ బోర్డ్ సభ్యులు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,సెంట్రల్ సెక్రటరీ అక్బర్ ఆలీ,బ్రాంచ్ సెక్రటరీ ఆంజనేయులు,ఏరియా వైస్ ప్రెసిడెంట్ లింగయ్య,ఏఐటియుసి సిహెచ్పి కమిటీ సభ్యులు సిహెచ్పి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సీతారామయ్య మేడే పతాక ఆవిష్కరణ చేసి మేడే ప్రాముఖ్యతను కార్మికులకు వివరించారు రానున్న రోజుల్లో కార్మిక చట్టాలు కాపాడుకోవాలని కార్మికులందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గంగాధర్,మెకానికల్ ఫోర్ మెన్ శ్రీనివాస్,వేణుగోపాల్, మండల శ్రీనివాస్,సిరాజుద్దీన్ ,నరేంద్ర, కిషోర్ కుమార్,రాజేంద్రప్రసాద్, కృష్ణస్వామి, సీతారామారావు ,సామల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, గోనే రాములు రాజేంద్రప్రసాద్ ,మొగిలి ఓదెలు మల్లేష్, మొదలగువారు పాల్గొన్నారు.

## చేబర్తి గ్రామంలో కార్మిక దినోత్సవ వేడుకలు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు తోట గణేష్ జెండా ఎగరవేయడం జరిగింది . కార్మిక సంఘంతో కలిసి ఆయన మాట్లాడుతూ.1866 సంవత్సరంలో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు,శ్రామికులు మే 1 వ తేదీన ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువన నిర్మాణ కార్మిక అధ్యక్షులు తోట గణేష్,మాజీ అధ్యక్షుడు తోట లక్ష్మణ్,ఉపాధ్యక్షులు చెమ్మని ప్రభాకర్, తోట నాగరాజ్,ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలరాజ్,కోశాధికారి కొంతం కనకయ్య,కార్యదర్శి కోటయ్య , భవన నిర్మాణ సంఘం సభ్యులు, హరిబాబు, యాదగిరి, కనకయ్య,మల్లేశం,నారాయణ,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

## గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ కార్మికుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.



అక్షర విజేత: చింతలపూడి
చింతలపూడి మండలం సీతానగరం గోద్రెజ్ ఆగ్రోవేట్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే పతాకావిష్కరణ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి డి యస్ వి డి. ప్రసాద్ చేసారు.ఈ సందర్భంగా ఫ్యాక్టరీ కార్మికులచే మేడే ప్రతిజ్ఞ చేయించారు.కార్మిక చట్టాలు మార్చి నాల్గు లేబర్ కోడ్లు రద్దుకై కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేయాలని ,ఇటీవల కాలంలో ఫ్యాక్టరీలలో ఉన్నతాధికారులు తనిఖీలు లేక అనేక ప్రమాదాలు జరిగి కార్మికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, ఫ్యాక్టరీలలో కార్మికుల భద్రతకు యాజమాన్యాలు సరైన చర్యలు చేపట్టాలని ,సంవత్సరాలు తరబడి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షుడు బాలకృష్ణ , కార్యదర్శి పి. పెద్దిరాజు , కోశాధికారి నత్త వెంకటేశ్వర్ రావ్ మరియు యూనియన్ నాయకులు ,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయన్ని దర్శించుకున్న ఆర్యవైశ్య తొలి మహిళ కార్పొరేషన్ చైర్మన్.. -కాల్వ సుజాత .....



అక్షర విజేత:, మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి మహిళ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన శుభ సందర్భంగా మరికల్ మండల కేంద్రంలో శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారిని వారు దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ మహిళ అధ్యక్షురాలు ఉషారాణి మరికల్ మండల అధ్యక్షురాలు పాలుట్ల స్వప్న , అంకిత ,లావణ్య, వీరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో,పట్టణ ఆర్యవైశ్య అద్యక్షులు కందూరి సత్యనారాయణ,పట్టణ యువజన అద్యక్షులు ఇల్లూరి రమేష్, నాగరాజు,పాలుట్ల శ్రీనివాసులు,పూరి రాజు,పాండయ్య,దత్తు,శివకుమార్ పాల్గొనాన్నారు.

## సారథి న్యూస్ లోగో ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



అక్షర విజేత గజ్వేల్ :-
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుదవారం ఇటీవల నూతనంగా ప్రారంభించిన సారథి న్యూస్ యూ ట్యూబ్ చానెల్ లోగో ఆవిష్కరించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు అని ప్రజా సమస్యలను వెలికి తీసి వారికి అండగా నిలిచేవారే నిజమైన జర్నలిస్టులు అని దుబ్బాక నియోజక వర్గం విజన్ ఆంధ్ర ఇంచార్జ్ గుడాల శేఖర్ గుప్తా, గజ్వేల్ మండల విజన్ ఆంధ్ర ఇంచార్జ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సారథి న్యూస్ యూట్యూబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని,సారథి న్యూస్ లోగో ఆవిష్కరణ మా చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషంగా ఉందని సారథి న్యూస్ టీమ్ వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల సమస్యలపై గళం విప్పుతూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని సారథి న్యూస్ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్,నాయకులు నరేందర్ రెడ్డి, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన తిమ్మాయిపల్లి బిఎస్పి నాయకులు

అక్షర విజేత నంగునూరు :-



నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగరాం బాను బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శిగా నంగునూరు మండలం ఇన్చార్జిగా బాధ్యతలు వహిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో రంగదాం బాను చెప్పేలా అమరేష్ చిట్యాల నవీన్ రంగదాం పరుశరాములు ఆరుట్ల మహేష్ చెప్పాలా అశోక్ మహంకాళి శేఖర్ రంగధాం రాకేష్ మంద రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తప్పట శంకర్ మరియు మండల కమిటీ నాయకులు తిమ్మాయిపల్లి గ్రామ శాఖ కమిటీ సీనియర్ నాయకులు వాల్లాద్రి రవీందర్ రెడ్డి పిల్లి నారాయణ చల్లారం నరేందర్ రెడ్డి మొత్తుకు లక్ష్మణ్ మల్యాల తిరుపతి పిల్లి నర్సింలు మరియు సీనియర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



అక్షర విజేత : చిగురుమామిడి:
చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్లమెంటరీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జడ్పీ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి అనూహ్య మైన ఉందని, కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతములో గెలిచిన ఎంపీలు కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రాష్ట్రములో తమ ఉనికిని కోల్పోతున్న బిఆరెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయడం వల్ల ప్రజలకు ఒరుగేది ఏమి లేదన్నారు. ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ కేంద్రములో అధికారంలో ఉండి వచ్చిన ఎంపీ ల్యాడ్స్ నిధులు పూర్తిగా ఖర్చు చేయలేక పోయారని, ఇంకా అదనపు నిధులు తెచ్చిన దాఖలాలు లేవన్నారు.నియోజకవర్గ అభివృద్ధిపై సరైన అవగాహన లేదని, గడిచిన 5ఏళ్లలో పార్లమెంట్ పరిధిలో మండల, జిల్లా పరిషత్ మరియు మున్సిపాలిటీ సమావేశాలకు ఎక్కడ, ఎన్నడూ కూడా హాజరు కాలేదని, ప్రజా సమస్యల పరిస్కారములో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మతము పేరా యువతలో చిచ్చు పెట్టాలని, అయోధ్య అక్షింతల పేరు జెప్పుకొని మళ్ళీ గెలువాలని చూస్తున్నారని, ఎంపీ గా మీకున్న అవగాహన ఏపాటిదో ప్రజలకు అవగత మైందన్నారు. దేశంలో భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని, ప్రజలు విచక్షణతో విజ్ఞతతో ఆలోచించి భాజాపా ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వములో రాష్ట్రములో ప్రజా పాలన కొనసాగుతుందని అలాగే దేశములో కూడా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కోరుకుంటున్న రాహుల్ గాంధీ నాయకత్వములో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పూల లచ్చిరెడ్డి, వంగ కనకయ్య,పొన్నం సంపత్, బుర్ర శ్రీనివాస్, కోనేటి రాములు, పెసరి శ్రీనివాస్ దోమ శ్రీనివాస్ రెడ్డి, దులిమిట్ట నర్సింహా రెడ్డి, జిల్లల్ల భగవాన్ ప్రసాద్, కవ్వంపెల్లి సంజీవ్ కుమార్, పోతర్ల శివాంజనేయులు, సౌదరి మొండయ్య సూరంపెల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గనంగా మేడే ఉత్సవాలు




అక్షర విజేత కొండపాక
మండలంలో వెలికట్ట, అంకిరెడ్డిపల్లి,తదితర గ్రామాలలో 138వ ప్రపంచ కార్మికుల దినోత్సవం(మే డే )సందర్భంగా %జూ×(వీ), జ×ఖ%, హమాలీ,భవన నిర్మాణ కార్మిక సంఘం,గ్రామ పంచాయతీ కార్మికులు,యుఈఈయు,జెండాలను ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా %జూ×(వీ% )ఉమ్మడి కొండపాక మండల కార్యదర్శి శ్రీ. అమ్ముల బాలనర్సయ్య, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చికాగోలో జరిగిన ప్రపంచ కార్మికుల నెత్తుటి మరకలకు సాక్షిగా ఎర్రజెండా ఆవిర్భావము జరిగగింది అని.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంది అన్నారు.మత రాజకీయాలు చేస్తూ ఢిల్లీలో రైతులను నిరంకుశంగా, అత్యంత పాశవీకంగా కేంద్రం రైతులను, వారి ఉద్యమాలను అణచి వేస్తుంది అన్నారు.అలాగే దేశంలో అభివృద్ధి,నిరుద్యోగం, నిత్యవసర ధరల పెరుగుదల, పెట్రోల్, డీజిల్ ధరలు,దేశంలోనీ సంపద అంత కార్పొరేట్ ల పరం చెయడం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం మొదలైన అంశాల మీద చర్చలు జరగకుండా, మతాల పేరిట,కులాల పేరిట దేశాన్ని, ప్రజలను చీలుస్తుంది అన్నారు.అదే విదంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి రాజకీయాలు చేస్తుంది అన్నారు. రాష్ట్రములో కరువు విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరేత్తినట్టు ఉందన్నారు. కొండపాక మండలంలోనీ వెలికట్ట, అంకిరెడ్డిపల్లి,దర్గా,బందాదం,దుద్దెడ,రవీంద్ర నగర్ గ్రామాలకు సాగునిరు కాల్వలు నిర్మాణం చేయాలనీ అన్నారు. లేనిచో పెద్ద ఎత్తున %జూవీ% పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని అన్నారు.ఉమ్మడి మండలంలోని వెలికట్ట,అంకిరెడ్డి పల్లి,దర్గా, బందారం ,దుద్దెడ,రవీంద్రనగర్ మర్పడ్గ,సిర్సనగండ్ల,తిమ్మారెడ్డిపల్లి,మేదినీపూర్,మాత్ పల్లి,మంగోల్,తిప్పారం,కుకునూర్పల్లి,కొనాయపల్లి,తదితర గ్రామాలలో జెండావిష్కరణలు చేయడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమలలో ముడోజు కనకాచారి,తాటోజు రవీంద్ర చారి,బర్మ కొమురయ్య,కొమురవెల్లి కనకయ్య,జగపతి నాగులు,గుమ్మడి లింగయ్య,ఎర్రబోయిన చంద్రయ్య,కనకయ్య,మర్కుక్ పోశయ్య,పోటోల్లనరహరి, నర్సింలు,మిద్దెకిష్టయ్య,రామచంద్ర,అంజయ్య,సత్తయ్య,అయిలయ్య,తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఉద్యమించాలి బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు టైగర్ భూమొల్ల కృష్ణయ్య




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ప్రపంచ కార్మిక దినోత్సవం, మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను, కాపాడుకోవడం కోసం కార్మిక వర్గం ఉద్యమించాల్సిన అవసరం ఉందని, బి ఆర్ టి యు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూముల కృష్ణయ్య పిలుపునిచ్చారు. బుధవారం మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వికారాబాద్ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు, మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బి ఆర్ టి యు, జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, యాజమాన్యాలకు, (టాటా, బిర్లా ,రిలయన్స్ అంబానీ ,ఆదాని గ్రూప్స్ ), లకు అనుగుణంగా కార్మిక చట్టాలల్లో అనేక మార్పులు తెచ్చి, కార్మికుల నడ్డి విరిసిందని, విమర్శించారు. కేంద్రంలోని బిజెపి, మోడీ, ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తూ, లక్షల కోట్లు ఆస్తులను వందల కోట్లకు డబ్బున్న సంపన్నులకు కట్టబెడుతుందనీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్పోర్ట్ చట్టం, తీసుకువచ్చి డ్రైవర్ల కి గుది బ%శీ%డగ మార్చారని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల ముందు అధికారంలోకి రాము అనుకొని, తెలంగాణ ప్రజలకు ఇబ్బడి , దిబ్బడిగా హామిలిచ్చి , కనీసం వారికి రావాల్సిన, పెండింగ్ జీతాలు ఇవ్వడంలో గాని, కాంటాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయడం లో గాని,ఘోరంగా విఫలం అయ్యారని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల ముందు కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిందని, జీతాలు పెంచుతామని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, నెల నెల జీతాలు చెల్లిస్తామని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని, ఇంకా ఎన్నో హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం , కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, ఇవ్వడం లేదని, విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , కార్మిక వర్గానికి, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భారీగా జీతాలు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా, 30 శాతం పిఆర్సి ఇచ్చి వారిని గౌరవించిందని, కొని యాడారు. కార్మిక చట్టాలను కాపాడుకోవాలంటే, హక్కులను సాధించుకోవాలంటే, కార్మిక వర్గం ,మళ్లీ మే డే స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, యూనియన్ నాయకులు, బి ఆర్ టి యు జిల్లా నాయకులు,చ్. అనంతయ్య, కృష్ణ, సురేష్, పద్మమ్మ ,లక్ష్మి,, లలిత,అనంతమ్మ, రాములు, పెంటమ్మ, బాలమని, కర్మికులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలి కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. బుధవారం జుక్కల్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకునే పార్టీ అని, టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కేవలం సెంటిమెంట్, కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి ఓట్లు వేయించుకొనే పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి దేశంలో ఉన్న ప్రతి పౌరుని ఖాతాలో పదిహేను లక్షలు వేస్తామని చెప్పిన హామీ ఏమైందన్నారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని ప్రమాదంలో పడేస్తూ నల్ల చట్టాలు తీసుకురావడంతో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ కేవలం ఆదాని అంబానీల కోసమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ బిజినెస్ పాటిల్ గా మారారని ప్రజలు తమ ఓటు అనే వజ్రాయుధంతో బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు,మండల అధ్యక్షుడు సంజు పటేల్, జడ్పిటిసి దాదారావు పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆస్పత్ వార్ వినోద్, అరుణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే బిజెపికి పవిత్ర గ్రంథం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామామాబాద్ సిటి : భారత రాజ్యాంగమే బిజేపికి పవిత్ర గ్రంథం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా బుధవారం నగరంలోని 9వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బిజెపి స్థానిక నాయకులతో కలిసి ఇంద్రాపూర్ లో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎక్కడికి వెళ్లిన మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నారని, ఆశీర్వదిస్తున్నారని, బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగమే మాకు పవిత్ర గ్రంథం అని, మహాభారతం, బైబిల్, ఖురాన్ తో సమానమని, దానిని రద్దు చేస్తాం అని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలలో ప్రజల విశ్వసన్ని కోల్పోయిందని, ప్రజలు ప్రశ్నిస్తున్నారని, తిరగబడుతున్నారని, ఆరు గ్యారంటీల, 420 హామీల నాటకం బట్టబయలు అవుతుందని, ప్రజల దృష్టి మరల్చుడానికి కాంగ్రెస్ బిజెపి పై బురద చళు ళ్ళతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని బిజెపి, మోడీ ఆధ్వర్యంలో దేశ అభివృద్ధి సాధ్యమని నమ్ముతున్నారని అన్నారు. దేశ ప్రజలందరు మోదీ వెంట ఉన్నారని, తప్పకుండ ఇందూర్ లో మరో సారి కాషాయ జెండా ఎగురావేస్తామని, అర్బన్ నుండి అత్యధిక మెజారిటీ సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ సాదు సాయి వర్ధన్, బిజెపి నాయకులు నాగరాజు, కిరణ్, కర్ణవర్ధన్, సాయినాథ్ మారుతి, అంబదాస్, ముక్తార్ సింగ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాద కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఓడించండి సిఐటియు



అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏరియాలోని జెండాను ఆవిష్కరించడం జరిగింది.అనంతరం బ్రాంచ్ నాయకులు మాట్లాడుతూ 8 గంటల పని కొరకై లక్షలాదిమంది కార్మికులు చికాగోలోని హే మార్కెట్లో పాలకుల దాహానికి అమరులైన కార్మికుల పోరాట స్ఫూర్తితో 8 గంటల పని విధానాన్ని సాధించుకోగలిగింది కార్మిక వర్గం. అలాంటి 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్మిక వర్గ రక్తాన్ని పెట్టుబడిదారులకు దోచిపెట్టెందుకు చట్టాలు చేస్తూ ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేటు పెట్టుబడిదారులకు చౌకగా కట్టబెడుతూ కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తున్న వచ్చే నెల 13న జరగనున్న ఎన్నికల్లో బిజెపి లాంటి కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని మే డే సందర్భంగా పిలుపునిచ్చారు.కార్మికులకు సమ్మె హక్కును లేకుండా చేస్తూ కనీస వేతనాన్ని తగ్గిస్తూ కార్మిక వర్గాన్ని దెబ్బతీస్తూ మతోన్మాద రాజకీయాలతో కార్మికులను విచ్ఛిన్నం చేస్తూ భక్తి భావంలో ముంచుతూ కార్మిక చట్టాన్ని మార్చి చట్టబద్ధత తయారుచేసి కార్మిక వర్గ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని అలాంటి మతోన్మాద రాజకీయాల్లో పాలకుల ఉచ్చులో చిక్కుకోకుండా మనమంతా ఒకే కులం కులం అదే శ్రామికులం అంటూ కార్మిక వర్గం ఐక్యతను చాటుతూ కార్మిక వ్యతిరేక చట్టాలు చేసిన పాలకులకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, అబ్బోజీ రమణ, వడ్లకొండ ఐలయ్య, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్,ఆర్గనైజర్ భేతి భరత్,వివిధ గనుల పిట్ సెక్రటరీలు బుద్దె సురేష్, జడల ప్రవీణ్,సంకె వెంకటేష్, ఆరిఫ్, లింగాల రమేష్,దెబ్బటి తిరుపతి, జోరుక వెంకటేష్,కలువల శ్రీనివాస్,కోడిమల్ల శ్రీనివాస్, ధనిశెట్టి సురేష్,విద్యాసాగర్,పంబాల హనుమంతు,శివకుమార్,నామాని సురేష్,నాగరాజు,జీవన్,కుమార్, మహేష్,తదితరులుపాల్గొన్నారు.

# ముస్లింలు భావి తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి వైఎస్సార్‌సీపీ ఓటేయ్యాలి

**కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్‌బాష**

**పట్టణంలోని ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం మైనార్టీల మెగా ఆత్మీయ సమావేశం**

**హాజరైన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పి అనిల్‌కుమార్ యాదవ్, కావటి శివనాగ మనోహర్ నాయుడు**



అక్షర విజేత చిలకలూరిపేట
ముస్లింలు తమ బిడ్డల కోసం భావి తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు నివ్వాలని కర్నూల్ ఎమ్మెల్యే హఫీజ్‌బాష సూచించారు. పట్టణంలోని గుర్రాల చావిడిలో ఉన్న ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాలులో బుధవారం ముస్లిం మైనార్టీల మెగా ఆత్మీయ సమావేశం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో ముఖ్య అతిధి ఎమ్మెల్యే హాఫీజ్‌బాషతో పాటు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ నరసరావుపేట ఎంపీ అభ్యర్థి పి అనిల్‌కుమార్ యాదవ్, చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు, జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా, బషీర్‌మేస్త్రీ, అబ్బాస్‌ఖాన్, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ అల్లీమియా, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మైనార్టీ విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించిన ఈ సదస్సులో ముందుగా పలువురు ముస్లిం సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా అతిధులకు ముస్లిం పెద్దలు సంప్రదాయమైన టోపీ, కండువాను కప్పి సత్కరించారు.

హాఫీజ్‌బాష మాట్లాడుతూ...

ముస్లింల జీవన ప్రమాణాల మార్పుకు గత ప్రభుత్వాలేవీ పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలు దారిద్ర్యపు అంచున ఉన్నారంటూ సచార్ కమిటీ, చీఫ్ జస్టిస్ సమర్పించిన నివేదికే ఇందుకు నిదర్శనం అన్నారు. నాడు వైఎస్సార్ ముస్లింలకు 4శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తే, నేడు సీఎం జగన్ నవరత్న సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ సామాజిక ఆర్థిక పరమైన న్యాయాన్ని చేకూర్చి వారి అభ్యున్నతికి బాటలు వేశారన్నారు. వార్డు మెంబర్ నుంచి డిప్యూటీ సీఎం వరకు అంతటా ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించడం జరిగిందన్నారు రానున్న ఎన్నికలు ముస్లింలకు ఎంతో కీలకమన్నారు. రానున్న ఎన్నికల్లో 100% ఓటు హక్కును వినియోగించుకొని వైఎస్ఆర్సిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముస్లింలు చంద్రబాబుకు మద్దతు ఇస్తే తమ బిడ్డల భవిష్యత్తును కూటమికి తాకట్టు పెట్టినట్లే అన్నారు. ముస్లింలు ఏకమై రిజర్వేషన్ రద్దు కాకుండా తమ ఓటుతో పెత్తందార్లకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. దేశమంతా ఏపీవైపు చూసేలా వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ చేకూర్చాలన్నారు.

ఎంపీ పీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ

వైఎస్సార్‌సీపీకి వెన్నుముక ముస్లింలేని, కార్పొరేట్ స్థాయి నుంచి మంత్రి పదవి వరకు తెచ్చిందని ప్రాణం ఉన్నంత వరకు మర్చిపోనన్నారు. సీఎం జగన్ ముస్లింలకు 2014లో 4, 2019లో 2024 ఎన్నికల్లో ఏకంగా 7 ఎంపీసీట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. ముస్లింలకు రాజకీయంగా చైర్మన్లు, మార్కెట్‌యార్డు, కార్పొరేషన్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం వరకు ఏ పార్టీ ఇవ్వని విధంగా పదవుల్ని జగన్ కట్టబెట్టారన్నారు. ముస్లింలు అన్ని విధాల బాగుపడాలని ఆలోచించిన ఏకైక వ్యక్తి ఆయనే అన్నారు. కూటమి బీజేపీ రిజర్వేషన రద్దు చేస్తే రాష్ట్రంలోని3వేల మెడికల్ సీట్లలో 120 మంది ముస్లిం విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రిజర్వేషన్ ద్వారా వేలాది మంది డాక్టర్లు, ఇంజినీర్లుగా మారి తమ కుటుంబాల్ని అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు. అమిత్‌షా, కిషన్‌రెడ్డి, పురందేశ్వరీ నేతలు ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని చెబుతున్నా..ఆపార్టీతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు ఎక్కడ ఖండించకపోవడం ముస్లింలపై ఉన్న కపటప్రేమను తేటతెల్లం చేస్తుందన్నారు. చిలకలూరిపేటలో 45వేలకు పైగా ఉన్న ముస్లింలు తమ బిడ్డలు, భావితరాల భవిష్యత్తు కోసం మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి రెండు ఓట్లను వేయాలన్నారు. రానున్న కాలంలో హాఫీజ్‌బాష రాజ్యసభ సభ్యుడిగా లోకసభలో ముస్లింల గళాన్ని వినిపించే గొప్ప అవకాశాన్ని జగనన్న కల్పిస్తున్నట్లు చెప్పారు. తమపార్టీకి బలం, నమ్మకం ముస్లింలే అని, ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా కావటి మనోహర్ నాయుడిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ..

అన్ని కులాలు..భిన్న మతాలు కలిసిన సెక్యులర్‌పార్టీ వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అన్నారు. అలాగే అన్ని వర్గాల అభ్యున్నతిని కాంక%ా





## ఈ నెల 3న కుమ్మర, శాలివాహన ప్రజాపతుల ఆత్మీయ సమావేశం.

అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట:ఈ నెల 3న చిలకలూరిపేటలోని బ్యాంకు కాలనీ, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా జరిగే కుమ్మర శాలివాహన ప్రజాపతుల ఆత్మీయ ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన వ్యవస్థాపాక అధ్యక్షులు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి పిలుపునిచ్చారు. చిలకలూరిపేట పట్టణంలోని కుమ్మర శాలివాహన ప్రజాపతి ఆఫీసులో పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేసి నియోజకవర్గ కుమ్మర, శాలివాహన, ప్రజాపతుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గం అధ్యక్షులు నిడమానూరి హనుమంతరావు తెలియజేశారు. ఈనెల 3వ తారీకు శుక్రవారం ఉదయం 11:00 గంటలకు బ్యాంకు కాలనీ, భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కనుక నియోజకవర్గంలో ఉన్న కుమ్మర, శాలివాహన, ప్రజాపతుల కుల బంధువులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కొండవీటి ఆంజనేయులు, కోశాధికారి సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కుక్ మండల ప్రజలకు ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన-ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం



అక్షర విజేత గజ్వేల్ :-(మార్కుక్ )
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ ఎర్రవల్లి గ్రామంలో నీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీపీ పాండు గౌడ్ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం. మే 1 న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మాజీ సీఎం దత్తత గ్రామం అయినా ఎర్రవల్లి లో కార్మిక సంఘం సభ్యుల సామ్రాజ్యవాద పెట్టుబడి దారి దోపిడి వ్యవస్థలో వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం పోరాడి అమరులైన కార్మికులకు నివాళులర్పించి, కార్మికుల చిహ్నంగా భావించే జెండాను గ్రామ కార్మికుల సంఘం సభ్యుల సమక్షంలో ఎగరవేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ1866 సంవత్సరంలో చికాగో లో 8 మంది కార్మికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు.నాటి నుండి నేటి వరకు ప్రపంచంలోని అన్ని దేశాల్లో కార్మికులు,శ్రామికులు మే 1 వ తేదీన ఒక పండుగలా జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలోమాజీ పిఏసిఎస్ కమ్మరి బాల్ రాజు, మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్,రామ్మోహన్ రెడ్డి,కార్మిక సంఘం సభ్యులు తొందూర్ శేఖర్, తొందూర్ ఎల్లయ్య, కొంతం జహంగీర్, అక్కరం బిక్షపతి, మల్లని యాదయ్య, తడెం సత్తయ్య, తడెం రాములు, సైదు రవి,మల్లని బాబు, ఏరోల్లా డేవిడ్,నాయకులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నార

## జిజిహెచ్ లో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరం



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ ప్రతిమరాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుండి హజ్ యాత్రకు వెళ్ళడానికి 375 యాత్రికులు నమోదు చేసుకోగా, అందులో సుమారు 330 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని, వారికి వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.



STAY CONNECTED
SUBSCRIBE
ENABLE
NOTIFICATION

## ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం
## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
## -వీ.సీ ద్వారా ఏర్పాట్లను సమీక్షించిన సీ.ఈ.ఓ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపడుతున్నామని నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వికాస్ రాజ్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో పార్లమెంటు ఎన్నికల పోలింగ్, కౌంటింగ్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, ఎపిక్ కార్డుల పంపిణీ, పోలింగ్ కేంద్రాలలో సదుపాయాల కల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం చేపట్టిన చర్యలు, ఓట్ ఫ్రమ్ హోమ్, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, ఈవీఎం ల ర్యాండమైజేషన్, వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలింపు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల వద్ద చేపడుతున్న భద్రతా చర్యలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలతో పాటు, డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్ల వద్ద చేసిన ఏర్పాట్లు, సువిధ ద్వారా అనుమతుల జారీ, సీ-విజిల్ లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం, పోటీలో ఉన్న అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడం తదితర అంశాలపై ఒక్కో జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల సన్నద్ధత గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను అందజేయడంతో పాటు ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థులందరికీ గుర్తులు కేటాయించామన్నారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉందని, ఈ మేరకు బుధవారం వెయ్యి బీ.యూ లు ఈవీఎం గోడౌన్ కు చేరుకున్నాయని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందంచే వాటి ఎఫ్.ఎల్.సీ జరిపిస్తున్నామని, ర్యాండమైజేషన్ అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ నియోజకవర్గ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. కాగా, ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్, సి-విజిల్ కరపత్రాన్ని సైతం సిబ్బందిచే ఇంటింటికి తిరిగి పంపిణీ చేయిస్తున్నామని అన్నారు. కొత్త ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని, నిర్ణీత గడువులోపు పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లు ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందాలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ ద్వారా ప్రయోగాత్మకంగా శిక్షణ ఇప్పించామని, పూర్తి పారదర్శకంగా, గోప్యతను పాటిస్తూ ఓటు సేకరించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీ.ఓలు, ఏపీఓలు, ఓపీఓలకు కూడా రెండవ విడత శిక్షణ కొనసాగుతోందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కౌంటింగ్ కేంద్రంతో పాటు డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించేలా చర్యలు తీసుకున్నామని సీ.ఈ.ఓ దృష్టికి తెచ్చారు. సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిశీలిస్తూ వెంటదివెంట అనుమతులు జారీ చేస్తున్నామని, సీ-విజిల్ ఫిర్యాదులతో పాటు జిల్లా స్థాయిలో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ కు 1950 ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సకాలంలో స్పందిస్తూ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికలలో ప్రలోభాలను నివారించేందుకు 22 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు రూ. 50.89 లక్షల నగదు, మరో రూ. 28 లక్షల విలువ చేసే ఆభరణాలను సీజ్ చేయడం జరిగిందని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనితర సాధ్యుడు సర్దార్ కాసు వెంగళ రెడ్డి..




అక్షర విజేత చిలకలూరిపేట చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో అనుకున్నది సాధించేంతవరకు పట్టువదలని విక్రమార్కుడిలా అహరహం శ్రమించి ఘన విజయాలు సాధించిన అనితర సాధ్యుడు సర్దార్ కాసు వెంగళరెడ్డి అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామకోటేశ్వరరావు అన్నారు. సర్దార్ కాసు వెంగళ రెడ్డి వర్ధంతి కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ప్రసన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది ఈ సందర్భంగా వెంగళరెడ్డి చిత్రపటానికి బేతంచర్ల రామకోటేశ్వరరావు గోవిందు శంకర శ్రీనివాసులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు చిలకలూరిపేట నియోజకవర్గంలో జన్మించి రాష్ట్ర రాజకీయాలను కనుసన్నలతో శాసించిన రాజనీతిజ్ఞుడు వెంగళ రెడ్డి అని వక్తలందరూ వేనోళ్ల కొనియాడారు. గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ గా రాజ్యసభ సభ్యునిగా రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకులు వెంగళ రెడ్డి గారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా తమ్ముడు బ్రహ్మానంద రెడ్డి సుదీర్ఘ కాలం పాలించడానికి వెనుకనున్న అదృశ్య వ్యక్తి,శక్తి వెంగళ రెడ్డి ని అన్నారు ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి శాసనసభ అభ్యర్థి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం రాధాకృష్ణ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్ పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నసీరురుద్దీన్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నప రెడ్డి ఈశ్వర్ చిలకా నాగరాజు ప్రధాన కార్యదర్శి కారు చోల స్వప్న కుమార్ భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా పట్టణ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ మహమ్మద్ రఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె పోగురాజు షేక్ బాబు షేక్ మునీర్ మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు షేక్ కాసిం సైద్ షేక్ ఫక్రుద్దీన్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమాలను కొనసాగించాలి
## సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ యూనియన్ జిల్లా అధ్యక్షులు.జి కిషన్



అక్షర విజేత మోర్తాడ్ : చికాగో అమరవీరుల నెత్తుటి సాక్షిగా కార్మికుల హక్కుల సాధన పరిరక్షణకై ఉద్యమించి సాధించుకోవాలన్నారు. నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలోని మార్కెట్ సెంటర్ వద్ద మేడేను పురస్కరించుకొని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు జి .జమున జెండా ఎగరవేయడం జరిగింది. అనంతరం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ మాట్లాడుతూ 138 సంవత్సరాల కిందట కార్మికుల పని దినముల మార్పు కోసం ఉద్యమించి అనేకమంది తమ అమూల్యమైన ప్రాణాలని రక్తతర్పణం చేశారని వారు అన్నారు వారి త్యాగ ఫలితమే నేడు ఎనిమిది గంటల పని విధానం అని ఆయన అన్నారు. అమరవీరులు సాధించిన కార్మిక హక్కులను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబరు కోడ్ లుగా విభజించి కార్మికుల హక్కులను కాలు రాస్తుందని కార్మికుల సంక్షేమ బోర్డులను రద్దు చేస్తుందని ఆయన అన్నారు. నూతన అటవి సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలని అడవుల నుండి గెంటి వేయడం కోసం 89 రకాల కనీసంపదలను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని వారన్నారు. ఢిల్లీలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ గిట్టుబాటు ధరపై ఒక చట్టం తేవాలని ఉద్యమిస్తున్న రైతంగంపై నరేంద్ర మోడీ ప్రభుత్వం కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకుందని ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం నిధులు లేవని చెప్పే ఈ ప్రభుత్వాలు విజయ మాల్యా లాంటి వాళ్ళ బ్యాంకు లోన్లను ఎలా రద్దు చేశారో చెప్పాలని వారన్నారు.ఈ చట్టాలు ఉన్నవాడికి చుట్టాలుగా మారి జేబు సంస్థగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు.ఇప్పటికైనా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుల్ని అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాపాడుకోవాలని ఆ వెలుగులో ఈ ప్రభుత్వాలు పనిచేయాలని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కులమత బేధాలతో పరిపాలన కొనసాగిస్తుందని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వారికి గొడవలు సృష్టించి విభజించు పాలించు అనే పద్ధతిలో పరిపాలన కొనసాగిస్తుందని వారన్నారు నరేంద్ర మోడీ మతోన్మాద విధానాలను ఎండగడుతూ,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు కార్మికులు కర్షకులు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు దయల్ సింగ్, లక్ష్మణ్, దశరథ్, దుర్గయ్య, శ్రీను ,నాగమణి , చిన్నక్క , మజీద్ పాల్గొన్నారు.

## శ్రామిక, కార్మికవర్గాల జీవితాల్లో చీకట్లు నింపిన జగన్ రెడ్డి: ప్రత్తిపాటి
## చిలకలూరిపేటలో టీఎన్‌టీయూసీ మే డే వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట

రాష్ట్రంలోని శ్రామిక, కార్మిక వర్గాల జీవితాల్లో చీకట్లు నింపిన నియంత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు. అన్నం పెట్టే అన్నదాతల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, కష్టం చేసే కార్మికులు పొట్టచేత బట్టుకుని వలసపోతుంటే ఇంక ఈ రాష్ట్రం అయిదేళ్ల పాలనలో సాధించిన పురోగతి ఏమిటని ప్రశ్నించారాయన. బుధవారం చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. తెలుగుదేశం కార్మిక విభాగం తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన ప్రత్తిపాటి కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి సంపద సృష్టించే కార్మికులు, కర్షకుల సంక్షేమమే లక్ష్యంగా రాబోయే తెలుగుదేశం కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు ప్రత్తిపాటి పుల్లారావు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా కార్మికవర్గానికి సంబంధించి అనేక సమస్యలపై పరిష్కారానికి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్నివర్గాలను ఏ లోటు లేకుండా చూసుకునే బాధ్యత చంద్రబాబుది అని ఈ సందర్భంగా మరోసారి గుర్తు చేశారు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షుడు బోనం శ్రీనివాసరావు, కార్మికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ కు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లు
## -కలెక్టర్ పర్యవేక్షణలో ఎఫ్.ఎల్.సీ నిర్వహణ





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ కు చేరుకున్నాయి. నిజామాబాద్ నియోజకవర్గ స్థానం నుండి 29 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున పోలింగ్ నిర్వహణ కోసం రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీంతో ఎన్నికల సంఘం నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ కు హైదరాబాద్ లోని ఈ.సీ.ఐ.ఎల్ నుండి అదనంగా వెయ్యి బ్యాలెట్ యూనిట్లను కేటాయించింది. ఈ మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో బ్యాలెట్ యూనిట్లను ఈ.వీ.ఎం గోడౌన్ లో భద్రపరిచారు. ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లచే బ్యాలెట్ యూనిట్లను మొదటి దశ పరిశీలన(ఎఫ్.ఎల్.సీ) చేపట్టారు. ర్యాండమైజేషన్ నిర్వహించిన మీదట, బ్యాలెట్ యూనిట్లను పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## పోలీసులకు సమాచారం అందించండి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని కుకునూరు గ్రామానికి చెందిన భోజపల్లి చిన్న గంగారం అనే వ్యక్తి ఈనెల 29న ఉదయం బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో, ఆ వ్యక్తి కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని వేల్పూర్ ఎస్సై వినయ్ తెలిపారు. ఇంట్లో నుండి బయటకు వెళ్లేటప్పుడు తెల్ల రంగు చొక్కా, ధోతి ధరించాలని, ముఖము గుండ్రంగా ఉంటుందని ఎస్.ఐ తెలిపారు. ఇట్టి వ్యక్తి ఎక్కడైనా అనిపిస్తే వేల్పూర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 8712659862 కు ఫోన్ చేసి సమాచారం అందించి సహకరించాలని ఎస్సై కోరారు.

## మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కి కృతజ్ఞతలు తెలియజేసిన బత్తినేని శ్రీనివాసరావు




అక్షర విజేత పురుషోత్తపట్నం
లిచిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తమపట్నం 31వ వార్డుకి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు ని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి గా నియమించిన సందర్భంగా ఆయన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ని కలసి సత్కరించటం జరిగింది, అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి.

## ప్రధాని మోడీ తోనే దేశ అభివృద్ధి



అక్షర విజేత మోర్తాడ్ : ప్రధాని మోడీ తోనే దేశ అభివృద్ధి సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గం భీమవరం మండలంలోని పురానీపేట్, దేవనపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల పని చేసే ప్రాంతానికి వెళ్లి ఉమ్మడి జిల్లాల బిజెపి అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 28అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అందిస్తున్నప్పటికీ, గత బిఆర్ఎస్ సీఎం కేసీఆర్, ప్రస్తుత కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి ఆయుష్మాన్ భారత్, పలు అభివృద్ధి పథకాలను అమలు చేసి అందించడం లేదన్నారు. విశ్వకర్మ పథకం ద్వారా ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందుతారని, ఉపాధి హామీ కూలీలకు వేతనం కూలి పెంచిన ఘనత ప్రధాని మోడీ దేనన్నారు. ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రతి ఇంటికి కరెంటు బిల్లు మాఫీతో పాటు, సబ్సిడీ కింద గ్యాస్ అందిస్తున్నారని, అలాగే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తే పసుపు బోర్డు పనులను వెంటనే ప్రారంభిస్తారని, అంతేకాకుండా చెరుకు ఫ్యాక్టరీలు తెరిపించి, ప్రతి ఒక్కరికి పనితోపాటు, యువతకు ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల, మండలాల, బిజెపి నాయకులు, బూత్ సాయి నాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లాను ఏర్పాటు చేయాలి మాజీ ఎంపీపీ అంబటి నవ కుమార్



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్నో సిమెంట్ పరిశ్రమలు పల్నాడు ప్రాంతమైన గురజాల, మాచర్ల నియోజకవర్గాలలో ఉన్నాయని అందువల్ల గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లాను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దాచేపల్లి మాజీ ఎంపీపీ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అంబటి నవ కుమార్ అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కొన్ని పరిశ్రమలు రన్నింగ్ లో ఉన్నాయి, కొన్ని పరిశ్రమలు భూములు కొని అనుమతుల కోసం వెయిట్ చేస్తూ ఉన్నాయి, దీనికి అనుగుణంగా మనం ఒకసారిపరిశీలించినట్లయితే మాచర్ల నియోజకవర్గం ప్రత్యేకతమాచర్ల పట్ట ణంలో కేసీపీ సిమెంట్ కర్మాగారం ప్రస్తుతం రన్నింగ్ లో ఉన్నది, పరాశక్తి సిమెంట్ రెంటచింతల మండలంలో ప్రస్తుతం రన్నింగ్ లో ఉన్నది, శ్రీ సిమెంట్ కు సంబంధించిన మైనింగ్ భూములు కారంపూడి మండలంలో ఉన్నాయి. కారంపూడికి కూత వేటు దూరంలో శ్రీ చక్ర సిమెంట్ కూడా ఉన్నదని, ఎల్ సి కె గ్రైండింగ్ యూనిట్ మూత వేయబడి ఉన్నది.మాచర్ల నియోజకవర్గంలో బ్రిటిష్ కాలంలో చేయబడిన ఐరన్ ఓర్ మైన్స్ కూడా లోయపల్లి అనే గ్రామంలో ఐరన్ వొర్ మైన్స్ ఉన్నవి అనేది నానుడి ,ఎత్తిపోతల అణుపు దగ్గర అపారమైన ఖనిజ సంపద ఉన్నది అనేది జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వాళ్లు వాళ్ల సర్వే రిపోర్ట్స్ లో కూడా పొందపరిచి ఉన్నారు. రెంటచింతల మండలం గోలి ప్రాంతంలో, వెల్దుర్తి మండలం రచ్చమల్లపాడు ప్రాంతాలలో ఎక్కువగా నాపరాయికి సంబంధించిన క్వారీలు ఉన్నాయి ప్రస్తుత పరిస్థితుల్లో నాపరాయి ఇండస్ట్రీ మూతపడ్డాయి. పలనాటికు తలమానికమైన నాగార్జునసాగర్ డ్యాం, నాగార్జునసాగర్ కుడి కాలవ బుగ్గ వాగు డ్యాం, మొదలగు సంబంధించినవి వాటర్ రీసోర్ప్ కు సంబంధించిన ఎన్నో ప్రాజెక్టులు అందుబాటు చేయవలసిన అవసరం ఉన్నది.

గురజాల నియోజకవర్గం విశేషాలు
దాచేపల్లి మండలంలో సాగర్ సిమెంట్ పరిశ్రమ, చెట్టి నాడు సిమెంట్ పరిశ్రమ, శ్రీ సిమెంట్ పరిశ్రమ,భవ్య సిమెంట్ పరిశ్రమ, ప్రస్తుతానికి రన్నింగ్ లో ఉన్నవి, ఈ పరిశ్రమల ద్వారా గురజాల నియోజకవర్గానికి కొత్త కల్చర్ వచ్చి పడింది. నార్త్ ఇండియా ఎంప్లాయిస్ సౌత్ ఇండియా ఎంప్లాయిస్ కలగలిపి భారతదేశంలో ఉన్న వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగస్తులు వచ్చి ఇక్కడ ఉద్యోగాలు చేస్తూ ఉన్నారు.ఫుడ్ ఇండస్ట్రీ, కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ, ట్రాన్స్పోర్ట్ ఇండస్ట్రీ, ఎడ్యుకేషన్ ఇండస్ట్రీ గురజాల నియోజకవర్గాన్ని కొత్త సొగసులు అద్దినట్టుగా ఉన్నదన్నారు.ఈ ఇండస్ట్రీస్ తో పాటుగా కొన్ని సిమెంట్ కంపెనీలు భూములు కొని ప్రభుత్వ అనుమతుల కోసం వెయిట్ చేస్తూ ఉన్నారు మై హోమ్ సిమెంట్స్, ఇమామి సిమెంట్స్, సరస్వతీ సిమెంట్, అంబుజా సిమెంట్స్ పై తెలుపబడిన కంపెనీలన్నీ కూడా అనుమతుల కోసం వేచి చూస్తున్నాయి.గురజాల నియోజకవర్గంలో సిమెంట్ కంపెనీలతోపాటుగా రంగుల పరిశ్రమ కూడా చాలా ఫాస్ట్ గా అభివృద్ధి చెందుతున్నది ఎందుకు అనగా రంగుల పరిశ్రమకు సంబంధించిన హైగ్రేడ్ మినరల్ లైవ్ స్టోన్ పల్నాడు ప్రాంతంలో ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడ గురజాల నియోజకవర్గంలో ఏషియన్ పెయింట్స్, నరలాగ్ పెయింట్స్, నేషనల్ ఇంటర్నేషనల్ బ్రాంచ్ ఎన్నో కంపెనీలు ఇక్కడ స్ ఎన్నో లప్పం కంపెనీలు దాచేపల్లి పిడుగురాళ్ల ప్రాంతంలో నెలకొల్ప బడి ఉన్నాయి .మినీ బాంబే గా పిలవబడుతున్న ఒకప్పుడు పిడుగురాళ్ల ఇప్పుడు సున్నం పరిశ్రమ కొంత ఇబ్బందికరమైన వాతావరణంలో ఉన్న మాట వాస్తవం. దీని కనుగుణంగా సున్నం పరిశ్రమ కార్మికులను మన ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైన్స్ ఇక్కడ అభివృద్ధి చెందటం పలనాటికి ఎంతో గర్వకారణం. నడికుడి పిడుగురాళ్ళని రైల్వే స్టేషన్లను అప్గ్రేట్ చేస్తూ ఇటు హైదరాబాద్ పోవటానికి తిరుపతి పోవటానికి చెన్నై వెళ్ళటానికి గుంటూరు వెళ్ళటానికి అనువైన మార్గం .ఐటీ హబ్ గా పిలవబడుతున్న హైదరాబాద్ కి మూడు నుంచి మూడున్నర గంటల్లో రోడ్డు, రైలు, బస్సులు ఎన్నో అవకాశాలు ఉన్నాయి, గురజాల నియోజకవర్గం చుట్టూ కృష్ణానది ప్రవహించటం ఎంతో అవకాశం.గురజాల నియోజకవర్గంలో అపారమైన కనిజ సంపద ఉన్నప్పటికీ, విద్య పరంగా కొంత మనం వెనుకబడి ఉండటం చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది,కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం.కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ హాస్పటల్ అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది. దాచేపల్లి, పిడుగురాళ్ల పట్టణాలు కలుపుతూ పలనాడు డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ పార్క్ ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది,గురజాల నియోజకవర్గంలో కేంద్ర, రాష్ట్ర. ప్రభుత్వం స్థాపించబడినమెడికల్ కాలేజీ ఉండటం కూడా ఎంతో శుభ పరిణామం గా భావించటం జరుగుతున్నది.గురజాల నియోజకవర్గానికి చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో విశేషాలు ఉన్నవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా గాని, వాటర్ రిసోర్స్ పరంగా గాని, ట్రాన్స్పోర్ట్ పరంగా గాని,రైల్వే కి సంబంధించిన పరంగా గాని, అన్ని అవకాశాలు గురజాలని జిల్లా చేయటానికి మెండుగా ఉన్నాయన్నారు.

## జీవోల పేరుతో మత్స్యకారులను బ్లాక్మెయిల్ చేయటం ఆపాలి. ఎస్సీ మత్స్యకారులను బ్లాక్మెయిల్ చేయటం ఇకనైనా ఆపాలి.

అక్షర విజేత, మధిర
మధిర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం1979లో సంఘం ఎస్సీ మత్స్యకారులతో ఏర్పడి.ఇప్పుడు 400 మంది చెరువుల మీద ఆధారపడి జీవిస్తున్నాము.అట్టి సంఘంలో ఒక సభ్యుడు నాగనబోయిన రామారావు(ముదిరాజు )2017 సంఘంలో చేరి.అదే సంఘమును మూడు సంవత్సరములుగా జీవోల పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ అధ్యక్షులను డబ్బులు అడుగుతూ మాట వినకపోయేసరికి సంఘంలో ఎస్సీ సభ్యులు 200 మందిని సంఘం నుండి తొలగించాలని రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ కు అతని కుల పెద్దల చేత ఫిర్యాదు చేయించి.వారి మాట వినని అధికారులపైన తప్పుడు ఫిర్యాదులు చేస్తూ సంఘం సభ్యులు సకాలంలో చేపలు పట్టుకోకుండా ఆటంకం కలిగిస్తూ.ఆర్థికంగా నష్టపరుస్తూ అధికారుల సమయాన్ని వృధాచేస్తూ.వారు మాట వినకపోయేసరికి అధికారులు అవినీతి చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి సంఘంలో ఉన్న 400 మంది సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేపించటం.కానీ ఆ మీటింగ్ లకు ఆ సభ్యుడు హాజరు కాకపోవడం.ఇన్ని కారణాలతో ఇతని వలన మధిర సంఘం చాలా నష్టపోయిన కారణముగా ది:-06-10-2023న సమావేశములో హాజరైన 302మంది సభ్యులు అతనిని సంఘం నుండి తొలగించడం జరిగింది.అతనిని సపోర్ట్ చేసే పెద్దలు ఇకనైనా ఎస్సీ మత్స్యకారులమైన మమ్ములను బ్లాక్మెయిల్ చేయటం ఆపాలి.
జిల్లా ఎస్సీ మత్స్యకారుల సమైక్య సంఘం సమన్వయకర్త.
సమావేశములో హాజరైన 302మంది సభ్యులు అతనిని సంఘం నుండి తొలగించడం జరిగింది.అతనిని సపోర్ట్ చేసే పెద్దలు ఇకనైనా ఎస్సీ మత్స్యకారులమైన మమ్ములను బ్లాక్మెయిల్ చేయటం ఆపాలి.జిల్లా ఎస్సీ మత్స్యకారుల సమైక్య సంఘం సమన్వయకర్త.

## శ్రీ పెద్దమ్మ దేవాలయ పంచమ వార్షికోత్సవ ఆహ్వానం ముదిరాజ్ సంఘం. దుద్దడ






అక్షర విజేత కొండపాక
కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పెద్దమ్మ తల్లి పంచమ వార్షికోత్సవం 02/05/2024 గురువారం రోజున మొదలుకొని 04/05/2024 శనివారం రోజు వరకు పూజా కార్యక్రమం జరుగును మొదటి రోజున గురువారం రోజున గణపతి పూజ స్వస్తి పుణ్యావాచనం అఖండ దీపారాధన అంకురరోపణము పృథ్వీకరణము ప్రధాన కలశ స్థాపన నవగ్రహ సర్వతోభద్ర మండప స్థాపన హారతి మంత్రపుష్పం సాయంత్రం పోచమ్మ బోనాలు . రెండవ రోజు శుక్రవారం కుండా సంస్కారం అగ్ని ప్రతిష్ట గణేశాది ఆవాహిత దేవత మూలమంత్ర ఆవాహనం మండల స్థాపన హారతి మంత్రపుష్పం సాయంత్రం మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కాకిపడగల వారిచే ఒగ్గు కథ. మూడవరోజు శనివారం రోజున ఉదయం ఆవాహిత మండప దేవత పూజ మూలమంత్ర హవనం పూర్ణాహుతి శ్రీ పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ్ ఉత్సవం ఓడిబియ్యం తీర్థ ప్రసాద వితరణ మరియు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగును పెద్దమ్మ బోనాలు కాకి పడగల వారిచే పెద్దమ్మ ఒగ్గు కథ చెప్పబడును కావున భక్తులు అందరూ ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనగలరు

## మోర్తాడ్, ఏరుగట్ల మండలాల్లో బిజెపి నాయకుల ప్రచారం



అక్షర భారతి, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సుంకేట్, డోన్ పాల్, పాలెం తిమ్మాపూర్, సెట్పల్లి ,ధర్మోర, మోర్తాడ్ వడ్డాట్, గాండ్ల పెట్,ఏరుగట్ల మండలంలోని గుమ్మిరియాలు, దోమ చందా, తాళ్ల రాంపూర్, తడుపాకల్, ఎయిర్ గట్ల, బట్ట పూర్, నాగేంద్ర నగర్ తదితర గ్రామాల్లో మండల బిజెపి నాయకులు ఏలేటి నారాయణరెడ్డి, ఉప్పల నరేష్, ఎంపీటీసీ వడ్డం ప్రసాద్, జె. లక్ష్మీనారాయణ, భోగ దేవేందర్, కుంట శ్రీనివాస్, ఖయ్యూం,ఆయా గ్రామాలలో బూత్ స్థాయి నాయకులు నిజాంబాద్ జిల్లా ఎంపీ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ బిజెపి ప్రచారం జోరుగా కొనసాగిస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తోనే అన్ని వర్గాల అన్ని గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతాయని నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయడమే కాకుండా కరపత్రాలను సైతం పంపిణీ చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.

## ఘనంగా మేడే దినోత్సవం



అక్షర విజేత, మాక్లూర్ : కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులు కార్మిక జండాను ఎగురేశారు. తమ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసిన కార్మిక సంఘం నాయకులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రం మాక్లూర్ సమీపంలో ఉన్న మద్యం డిపో కార్మికులు కార్యాలయ ఆవరణలో కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో దుబాయ్ శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్






## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం.



అక్షర విజేత తల్లాడ:
ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) వేడుకలను మంగళవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే జెండాను హమాలీ కార్మికుల వర్కర్ యూనియన్ అధ్యక్షులు చిర్రా లింగయ్య ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు హాజరై మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు. తమ పార్టీతోపాటు అనుబంధ సంఘాలన్నీ కార్మికుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని గుర్తు చేశారు. కేంద్రం ప్రభుత్వం కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని, వారికి అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు గొడుగునూరి సీతారాం రెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు రాఘవులు, హమాలి వర్కర్స్, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.లి

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### సందడిగా 20 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు



అక్షర విజేత కొండపాక
కుకునూరుపల్లి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ 2003 - 2004 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం రిమ్మనగూడ %వా%4 బ్రాకెట్ ఆల్ లో సందడిగా సాగింది. 10వ తరగతి పూర్తి చేసి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా సంబరాల పేరిట 20 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగాయి. ఈ సందర్బంగా విద్య నేర్పిన గురువులకి విద్యార్థిని విద్యార్థులు సన్మానం చేసి గౌరవించుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మురిసిపోయారు.
ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది కి పైన విద్యార్థులు మరియు చదువు చెప్పిన గురువులు అందరూ పాల్గొన్నారు.
పాల్గొన్న గురువులు అప్పటి హెచ్ఎం బషీరుద్దిన్ రవీందర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి నాగేంద్రం రాజిరెడ్డి తహీర్ మల్లేశం ఆంజనేయులు విద్యార్థులు బ్రహ్మచారి యాదగిరి నవీన్ సురేష్ గౌడ్ మహేష్ రజిత శ్రీమతి అనిత మాధవి రాణి శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో రికార్డు జవాన్లకు ఘన స్వాగతం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం విలేజ్ నెంబర్ 5, 12 కు చెందిన ఇద్దరు జవాన్లు హవాల్దార్ గోకుల్ మిస్త్రీ, హవాల్దార్ ధనుంజయ్ సర్కార్ బెంగుళూరు ఏఎస్ సీలో విధులు నిర్వహిస్తూ ఎప్రిల్ 30 న రిటైర్ అవ్వడం జరిగింది. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం సికింద్రాబాద్ పాట్నా ఎక్స్ ప్రెస్ లో కాగజ్ నగర్ రైల్వే స్టేషన్కు వారిద్దరూ విచ్చేసిన సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. వారిని పూలమాలలతో సత్కరించి వారి గ్రామం వరకు ఊరేగింపుగా వెళ్ళారు.



## మహిళ అధ్యక్షులకు దక్కని గౌరవం.

**స్టేజ మీద కనిపించని మహిళలు.**

**కొత్తగా జాయిన్ అయిన వారికే స్టేజ మీదకు ఆహ్వానం.**

**పచారానికి మాత్రం మహిళలు అవసరమా.**



అక్షరవిజేత, శంకర్ పల్లి
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో మణి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ మండలం, మున్సిపల్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ యొక్క సమావేశంలో స్టేజి మీదికి మహిళలను ఆహ్వానించకపోవడం సిగ్గుచేటు అని పలువురు గుసగుసలాడుతున్నారు. ప్రతిరోజు కష్టపడి మహిళలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ని గెలిపించాలంటూ గడపగడప ప్రచారం, కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రతి ఒక్క మహిళకు వివరిస్తున్నారు. సొంత పనులు వదులుకొని ఎర్రటి ఎండలో కష్టపడుతున్న మహిళలకు ఏం గౌరవం ఇచ్చారు అని పలువురి విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు పార్టీ కోసం కష్టపడి పని చేస్తే, ఈరోజు ఇంత పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి కూడా మహిళలకు స్టేజి మీదకి ఆహ్వానించకపోవడం మహిళలను అవమానపరిచినట్టేనని మహిళలు అనుకుంటున్నారు. ఈరోజు కొత్తగా పార్టీలో జాయినింగ్ అయినా వారికి స్టేజి మీదకి ఆహ్వానిస్తారా అని పలువురి విమర్శలు వినిపిస్తున్నాయి.

## మాదిగలు బిజెపికి ఓటు వేయొద్దు

**ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే మీడియా ముందుకు వస్తాడు మందకృష్ణ మాదిగ**

**మందకృష్ణ మాదిగ తన స్వార్థం కోసం కృషి**

**మంగళవారం జరిగిన మందకృష్ణ మాదిగ బిజెపికి ఓటు వేయమనడం సిగ్గుచేటు**

**కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
మందకృష్ణ మాదిగ తన స్వార్థం, తన పొట్ట నింపుకోవడం కోసమే ఎంఆర్పిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశాడని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు ఘాటుగా విమర్శించారు. బిజెపికి మాదిగలు మద్దతు తెలపాలని సభాముఖంగా చెప్పడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శాసనసభాపతి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కోటపల్లి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పి.మల్లేశం, ధన్నారం జంగయ్య, బక్క యాదగిరి, బుచ్చయ్య, మల్లేశం, కొత్తగడి నాగరాజు, ముత్తెరగల్ల ప్రమోద్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వచ్చినప్పుడు మందకృష్ణ మాదిగ తన స్వలాభం కోసమే ప్రత్యక్షమవుతాడని స్పష్టం చేశారు. మాదిగలు అంతా బిజెపికి ఓటు వేయమనడం మందకృష్ణ మాదిగకు సిగ్గు చేటన్నారు. సమావేశానికి వచ్చినంత మాత్రాన మాదిగలు ఓటు వేయరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంతో మేలు చేసిందని ఆయన గుర్తు చేశారు. బిజెపి మోసపూరిత పార్టీ అని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి అహర్నిశలు కృషి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పి.మల్లేశం మాట్లాడుతూ మాదిగలకు పూర్తి న్యాయం చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. మాదిగలకు అన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని జెప్పి పొడిచారు. ఎన్నికల సమయంలోనే మందకృష్ణ మాదిగకు మాదిగలు గుర్తుకు వస్తారా అని ఆయన ప్రశ్నించారు. మాదిగలకు అన్యాయం చేసిన బిజెపి పార్టీకి మాదిగలు ఓటు వేయరని ధీమా వ్యక్తం చేశారు. దళితులకు అన్యాయం జరిగినప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నావని ఆయన మీడియా ముఖంగా ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో దళితులు ఆపదలో ఉన్నప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నారని ఆయన ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ మాటలు వినాల్సిన అవసరం మాదిగలకు లేదని ఆయన స్పష్టం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే మన ధర్మాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. మాదిగల అందరూ కన్నెర్ర చేస్తే మందకృష్ణ మాదిగ తట్టా బుట్టా సర్దుకొని పారిపోతాడని ఘాటుగా విదళితులకు అన్యాయం జరిగినప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నావని ఆయన మీడియా ముఖంగా ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో దళితులు ఆపదలో ఉన్నప్పుడు మందకృష్ణ మాదిగ ఎక్కడున్నారని ఆయన ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ మాటలు వినాల్సిన అవసరం మాదిగలకు లేదని ఆయన స్పష్టం చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే మన ధర్మాన్ని అమలు చేస్తుందని ఆరోపించారు. మాదిగల అందరూ కన్నెర్ర చేస్తే మందకృష్ణ మాదిగ తట్టా బుట్టా సర్దుకొని పారిపోతాడని ఘాటుగా విమర్శించారు..

## రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన భాజాపా నాయకులు



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కొమురంభీం జిల్లా సిర్పూర్ మండలం వేంపల్లి గ్రామం వద్ద కాగజ్ నగర్ - సిర్పూర్ దక్షిణ మధ్య రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతుండగా బుధవారం బీజేపీ నాయకులుపనులను మాజీ ఎంపీ గోడం నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంంలో భాజాపా జిల్లా అధ్యక్షులు డా. కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఉదార స్వభావాన్ని చాటుకున్న కాంగ్రెస్ నాయకులు

### మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం



అక్షర విజేత అలంపూర్
జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలోని పూటన్ దొడ్డి గ్రామంలో బజారి బుధవారం హార్ట్ ఎటాక్ తో మరణించారు. రోజువారీగా ఆటో నడుపుకుంటూ భార్య ముగ్గురు పిల్లలను పోషించేవారు . బజారి హఠాత్ మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బజారి పార్థివదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన బజారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా నాగరాజు నాయుడు 5000/- రూపాయలు,ఎర్రవల్లి ఎంపిటిసి భర్త నీలి లక్ష్మి శ్రీనివాసులు 5000/- రూపాయలు,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ 5000/ రూపాయలు.కొండేరు పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్ట్ తరపున పోతురాజు సోమనాద్రి కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

## విద్యాకుసుమాలను అభినందించిన ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు.



అక్షర విజేత తల్లాడ:
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో మండల కేంద్రంలో గల బాలభారతి విద్యాలయం, యూనివర్సల్ పాఠశాలలో అదేవిధంగా బిల్లుపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించినటువంటి ముగ్గురు విద్యార్థులు 10/10 జీపీఏ తో మండలంలోని ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విషయం అందరికీ తెలిసిందే.విషయం తెలుసుకున్న ఎంపీపీ వ్యక్తిగత పనులపై దూర ప్రాంతంలో ఉన్న తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఎస్ఎస్సి ఫలితాలలో కార్పొరేటు స్కూళ్లకు ధీటుగా మండల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన బాలభారతి విద్యాలయానికి చెందిన పసుపులేటి అనూష,గుండా స్నేహత్ లను అదేవిధంగా యూనివర్సల్ పాఠశాలకు చెందిన బి. హర్షిత్ రెడ్డి లకు, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఒక నిరుపేద కుటుంబానికి చెందిన కొలిపాక కోటేశ్వరి 9.7 జిపిఏతో ఉత్తీర్ణత సాధించినందుకు ఆయా విద్యార్థులకు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.కష్టపడి చదివి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిన మీరు మరొక అడుగు ముందుకు వేసి చదువులో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థితిలో మీతల్లిదండ్రులకు,మీమీ గ్రామాలకు,మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
STAY CONNECTED
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం మే 2,2024

## జోరుగా ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం







అక్షర విజేత, మరికల్/ధన్వాడ:

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో బుధవారం మరికల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు సుపరిపాలన అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఐదు సంవత్సరాలలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రచారం జోరుగా నిర్వహించారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు మహబూబ్ నగర్, జడ్చర్ల, షాద్ నగర్, కొడంగల్, నారాయణపేట, మక్తల్, దేవరకద్ర ఉండగా అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అందుకుగాను మహబూబ్ నగర్ పార్లమెంట్ కూడా కాంగ్రెస్ పార్టీ గెలవాలని అన్నారు. నారాయణపేట నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఉండడం ఎంపీ స్థానంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించుకుంటే మన నారాయణపేట జిల్లా ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు బెలగుంది వీరన్న, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంచరి హరీష్, వెల్డింగ్ సూర్య ప్రకాష్, రామకృష్ణ రెడ్డి, ఆంజనేయులు, మల్లేష్, మమ్మద్, రాఘవేందర్, అల్లా బకాష్, మంగలి రఘు, సీమ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలి సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండులో మేడే సందర్భంగా ఎర్రజెండాను పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ చికాగో అమరులకు ఈ మేడే సందర్భంగా చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన వారి రక్తపు పుట్టిన ఎర్రజెండానే మేడే సందర్భంగా ఎగరవేయడం జరుగుతుందని వారన్నారు. అదేవిధంగా సాధించిన పనిగంటలు కార్మికుల హక్కులు ప్రపంచ వ్యాప్తంగా సాధించుకోవడం జరిగింది.కానీ ఇప్పుడు భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అధికారుల్లో కొచ్చిన తర్వాత సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారు. కార్పొరేటు అనుకూలంగా నిర్ణయాలు చేయడం జరుగుతుంది. ఈ బీజేపీ ప్రభుత్వం రైతు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంది కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లోబిజెపి ప్రభుత్వానికి గద్దె దించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్ రెడ్డి,నిరంజన్,వెంకటయ్య, భాస్కర్,నరసింహ, చంద్రయ్య,చిన్నమ్మ,వెంకటమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



## యువగర్జన సభను విజయవంతం చేయండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్



అక్షర విజేత,టేక్మాల్ :-

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ సురేష్ షెట్కార్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు టేక్మాల్ మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ.సురేష్ షెట్కార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపిచ్చారు.రేపు ఆందోల్ నియోజకవర్గం వట్పల్లి మండల కేంద్రంలోని స్థానిక %ూ=% గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరగబోయే "యువ గర్జన సభ"ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిద్దు,మండల ఉపాధ్యక్షుడు ఖాజా,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ అద్యక్షులు,కార్యదర్శులు సంగమేశ్వర్,హరి ప్రసాద్,మహేష్ రెడ్డి,శ్రీకాంత్,కుమార్ యాదవ్,నాయికోటి బాబు,శ్రీకాంత్,నవీన్,సాయి శేషు గౌడ్,రియాజ్,మహేష్,శ్రావణ్, భూషణ్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం రూరల్ పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ సి.పి.ఎం సి.పి.ఐ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం..

**లిదొంగ పిండి, కొత్త పూసలమర్రు, జగన్నాధపురం గూట్లపాడు ,**
**గొల్లవానితిప్ప దెయ్యాలతిప్ప ,నారాయ ణపురం ,రామాయణపురం**
**దిరుసుమర్రు ,యనమదుర్రు**
**ఎన్నికల ప్రచారం....**
**విశేష స్పందన తో సాగిన కాంగ్రెస్ ప్రచారం....**



అక్షరవిజేత,భీమవరం:

కేంద్రంలో అధికారం చేపట్ట
బోయేది ఇండియా కూటమి ఖాయమని భీమవరం అసెంబ్లీ అభ్యర్థి అంకెం సీతారామ్ బుధవారం భీమవరం రూరల్ లోని దొంగపిండి, కొత్త పూసలమర్రు జగన్నాధపురం గూట్లపాడు గొల్లవానితిప్ప దెయ్యాలతిప్ప నారాయ ణపురం రామాయణపురం దిరుసుమర్రు యనమదుర్రు
పలు గ్రామాల్లో ఇంటింటి
ప్రచారం చేశారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా గ్రామాలలో మంచినీటి సమస్య అధికంగా ఉంది కాంగ్రెస్ పార్టీ
భీమవరం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మే నెల 13 జరగబోయే ఎన్నికలలో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి చేస్తున్న అరాచక ప్రభుత్వం వల్ల ప్రజలు విసుగు
చెందారు కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకోవాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 9 గ్యారెంటీలను ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు.
ప్రతి పేద కుటుంబంలో ఒక లక్ష మహాలక్ష్మి పథకం కింద మహిళకు 8333 వేల రూపాయలు ప్రతి నెల మరియు రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్ మరియు వికలాంగులకు 6000 రూపాయలు నెలవారి పెన్షన్ రైతు రుణమాఫీ 2 లక్షలు ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారెంటీ ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్క ఇల్లు ఉచిత విద్య కేజీ టు పీజీ ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఆయన తెలియజేశారు.బిజెపి పాలనలో ప్రజలకే భద్రత లేదని అన్నారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు( జె ఎస్ ఆర్) సిపిఐ సిపిఎం నాయకులు చెల్లబోయిన .వెంకటేశ్వరరావు డి .త్రిమూర్తులు
ఎం .వైకుంటారావు,పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్ రాష్ట్ర కార్యదర్శి దుండి. రవివర్మ భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం. రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు. మణికంఠ ముత్యం విజయకుమార్ పాకెర్ల .బాబ్జి కూరెళ్ళ .సాయి వెంకట రామరాజు కాంగ్రెస్ సిపిఎం సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు...

## మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ వాయిదా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ నియామకాల భర్తీ కొసం అర్హులైన అభ్యర్థుల నుండి డేటా ఎంట్రీ ఆపరేటర్ -11, ఆఫీసు సబార్డినేట్ -09, ల్యాబ్ అటెండెంట్ -03, థియేటర్ అసిస్టెంట్ - 01 మొత్తం 24 పోస్టులకు సంభందించి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హుల తొలి జాబితా వివరాల ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్-694, ఆఫీసు సబార్డినేట్ - 1533, ల్యాబ్ అటెండెంట్ -204, థియేటర్ అసిస్టెంట్ -04 దరఖాస్తులు స్వీకరించినట్లు సంభందించిన వివరాలు ఇదివరకే విడుదల చేయడం జరిగిందని జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 2వ తేదీన నిర్వహించాల్సిన ఎంపిక ప్రక్రియ అనివార్య కారణాలవల్ల ఆలస్యం అవుతున్నందున, తుది జాబితా విడుదల, లాటరీ ప్రక్రియ నిర్వహించే తేదీని తదుపరి తెలియపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో వివిధ పోస్టుల నిమిత్తం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులు ఇట్టి విషయాన్ని గమనించగలరని తెలిపారు.

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన సంఘ సేవకులు! జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోనిశభాష్ పల్లి గ్రామంలో జాల మహేష్ కు కాలు యాక్సిడెంట్ కావడం వలన అతని పరామర్శించిన మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యుడు ప్రముఖ సంఘ సేవకులు శివంపేట జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో శభాష్ పల్లి తాజా మాజీ సర్పంచ్ పార్వతీ సత్యం శివంపేట తాజా మాజీ వార్డ్ సభ్యుడు బాసంపల్లి పోచ గౌడ్ , వెంకటేష్ ,ఇస్మాయిల్ పెయింటర్, రాజు ,భాస్కర్, సత్యనారాయణ , చింతల మహేష్, శేఖర్ ,పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నౌగాం బస్తీలో బీజేపీ అభ్యర్థి ఇంటింటి ప్రచారం





అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని నౌగాం బస్తీలో బుధవారం ఉదయం ఇంటింటికి బీజేపి ప్రచారం కార్యక్రమంలో భాగంగా బీజేపీకి ఓటు వేయవలసిందిగా బీజేపి అభ్యర్థి గోడం నగేష్, సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీశ్ బాబు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అంటే నరేంద్ర మోదే నాయకత్వం ఎంతో అవసరమని తెలిపారు.

## ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు నీలం మధును గెలిపించాలి..

### జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం..

### మెదక్ లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు మద్దతు





అక్షర విజేత :-

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణకు అందరూ ఏకమై పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో బుధవారం తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో " రాజ్యాంగ పరిరక్షణ " నిర్వహించిన సదస్సుకు ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా గత పదేళ్ల బిజెపి పాలనలో అసమానతలు తీవ్రంగా పెరిగిపోయాయని అన్నారు 70 కోట్ల మంది పేద ప్రజలు 15శాతంమాత్రమే సంపాదన కలిగి ఉన్నారని తెలిపారు. ఇంత తీవ్రమైన ఆసమానతలు ఎన్నడూ లేవని స్పష్టం చేశారు. రైతులకు ఐదు లక్షల కోట్ల రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదన్నారు. కానీ 30 లక్షల కోట్లు కార్పొరేటర్ రంగానికి రుణమాఫీ చేశారని చెప్పారు. అలాగే నిరుద్యోగం దాదాపు నాలుగు రేట్లు పెరిగిపోయిందన్నారు. వ్యవసాయం మీద వ్యవసాయ బడ్జెట్ 30శాతం తగ్గించింది, వ్యవసాయ సబ్సిడీ 43 శాతానికి తగ్గించిందన్నారు. జీఎస్టీతో దాదాపు 38 వేల కోట్లు అదనపు ఆదాయం వసూలు చేసిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి సంస్కరణలు సవరణ చేస్తామని చెప్పి మెజారిటీ కోసం 400 సీట్లు అడుగుతున్నారని తెలిపారు. అసమానతలు పెరగకుండా ఉండాలంటే బిజెపికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ అనుకూలంగా ఓటు వేసి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలిపించాలని ప్రొఫెసర్ కోదండరాం అభ్యర్థించారు. ఇందుకోసం ప్రచార విస్తృతం చేసేందుకు అన్ని ప్రజా సంఘాలు, చిన్న పార్టీలతో మాట్లాడుతున్నామని చెప్పారు. అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి మీటింగులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే ఎందుకుగాను కరపత్రాలను కూడా పంపిణీ చేయనున్నామని వివరించారు. ఈ సమావేశంలో రైతు స్వరాజ్ వేదిక కన్వీనర్ కానుగంటి రవి, టిఆర్టిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి , టిపిటిఎఫ్ మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలు, డిబి ఆనంద్, మైనారిటీ నాయకులు తాహిర్ బాయ్, షఫీ, ఎండి జాకీర్ మధుసూదన్ రెడ్డి, హనుమంత్ రెడ్డి పాపన్నపేట మాజీ జడ్పిటిసి మల్లప్ప, రామయంపేట్ మహిళా నాయకురాలు అశ్విని, రమేష్ గౌడ్, తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు .





## అభివృద్ధిలో ఆదర్శంగా భీమవరం తీర్చిదిద్దాం....

### మరో అవకాశం ఇవ్వండి..

### మరింత అభివృద్ధి చేస్తాను..

### ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



లిఅక్షర విజేత ,భీమవరం:

భీమవరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దానని మరో అవకాశం ఇస్తే భీమవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా నిలుపుతానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం భీమవరం పట్టణంలోని 36, 37, 38, 39 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లోని ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికి నీరాజనాలు పట్టారు. మహిళలు, వృద్ధులు చిన్నారులు ఆయనపై పూల వర్షం కురిపించారు. వార్డుల్లోని ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో భీమవరం పట్నాన్ని దాదాపు రూ 130 కోట్లతో కేవలం 58 నెలలలో అభివృద్ధి చేయడం జరిగింది అన్నారు. పట్నంలో ఏ వార్డు చూసినా అభివృద్ధి చేసిన సీసీ రోడ్లు డ్రైన్లు అభివృద్ధికి నిదర్శనంగా కనిపిస్తున్నాయన్నారు. తాను నాడు నేడు కూడా ఎమ్మెల్యేగా శాశ్వత అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి కరోనా బారిన పడిన వారికి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఏర్పాటు చేయడం ' కోవిడ్ కేర్ సెంటర్లో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు ఉండేలా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ సేవలందించిన కోవిడ్ కేర్ సెంటర్ గా భీమవరం కోవిడ్ కేర్ సెంటర్ నిలిచిందన్నారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తూ భీమవర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రభుత్వం తరపున ఒకటి, దాతల సహకారంతో మరొకటి ఆక్సిజన్ ప్లాంట్ లు కూడా నిర్మించామన్నారు. అలాగే ఏ ఆరోగ్య సమస్య వచ్చినా దూర ప్రాంతంలో ఉన్న ఏలూరు వెళ్ళనవసరం లేకుండా భీమవరంలోనే వంద పడకల ఆసుపత్రి నిర్మించడం జరుగుతుందన్నారు. భీమవరంలోని చివరి ప్రాంతాలకు సైతం తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ సరఫరా పనులను వేగంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. పట్నంలో ప్రస్తుతం రెండు కోట్ల 80 లక్షల తాగునీరును పుష్కలంగా అందిస్తున్నామన్నారు. అలాగే శరవేగంగా తాడేరు వంతెన నిర్మించి ప్రజా వినియోగం లోకి తీసుకురావడం జరిగింది అన్నారు. భీమవరం పట్టణానికి సంబంధించి 35 ఏళ్ల తర్వాత నూతన మాస్టర్ ప్లాన్ ను సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో తీసుకువచ్చిన ఘనత తనకు దక్కిందన్నారు. అలాగే యనమదుర్రు డ్రైన్‌పై మూడు వంతెనలకు సంబంధించి అప్రోచ్ రోడ్ల కోసం రూ 36 కోట్లు కూడా ప్రభుత్వం విడుదల చేయగా టెండర్ ప్రక్రియ నడుస్తున్న దశలో ఎలక్షన్ కోడ్ రావడం జరిగింది అన్నారు. ఈ ఎన్నికలలో కూడా నేను విజయం సాధించి భీమవరంలో మిగిలిన కొన్ని శాశ్వత అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసే విధంగా ప్రజలు తనకు అండగా ఉండాలని అన్నారు. తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడినని, ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొచ్చే నాయకులు మాదిరి కాదన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో భీమవరంలో అప్పటి ఎమ్మెల్యే అంజిబాబు చేసిన అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు.

%ి19:21, 01/05/2024ి ం91 96667 89415: జుఅు

## మోడీపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాక్యాలు అర్ధరహితం

### చిల్లార రాజకీయలు మానుకోవాలి

### ఎంపీ ధర్మపురి అరవింద్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశ ప్రధాని మోడీపై రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాక్యాలు అర్ధరహితమని, హుందాగా మాట్లాడాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ఒకవైపు ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రపంచానికే ఆదర్శ నాయకుడిగా అన్ని దేశాలు అభివర్ణిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీపై ఇష్టంవచ్చినట్లు మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పదవులపై ఆశ లేదని, ప్రజలకు సేవచేసే మంచి నాయకుడు కోసం వచ్చామన్నారు రేవంత్ భాష, కేసీఆర్ భాష రెండు ఒకేలా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని ధ్వజమెత్తారు. తీరు మారకుంటే రేవంత్ రెడ్డి చరిత్రలో 420లా మిగిలిపోతావని విమర్శించారు. దేశంలోనే అత్యంత ఎజెండాతో ఈ ఎన్నికలు కొనసాగుతున్నాయన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి ఆరుగ్యారెంటీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు కాలయాపన చేస్తున్నాడు తప్ప చేసిందేమీ లేదన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో రేవంత్ రెడ్డి రోజుకో ప్రకటన చేస్తున్నారన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని వేసిన కమిటీ కాలయపాన చేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. పసుపు బోర్డుపై పదేపదే రాలేదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు, ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు తీసుకోవస్తామని ధర్మపురి అరవింద్ నొక్కి చెప్పారు. అవగాహన రాహిత్యంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. అధికార యావ కోసం కాంగ్రెస్ నాయకులు రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. జీవన్ రెడ్డి 17సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నావ్, వయసుకు తగ్గట్టు మాట్లాడాలని, రోజుకో అబద్ధం చెప్పి ప్రజలను మోసం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భారీ మెజార్టీతో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబటిపల్లి హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు



అక్షర విజేత, మహాదేవపూర్: ,మహాదేవపూర్:

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో హమాలీ సంఘం భవనం వద్ద హమాలీ సంఘం అధ్యక్షులు సంబరాతి సారయ్య ఉపాధ్యక్షులు చింత వెంకన్న ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి హక్కులు సాధించుకునే రోజు మేడే అని తెలిపారు. మే డేస్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం ఐక్యతగా పోరాడాలని కోరుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని తెలిపారు. కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో. సారయ్య. వెంకన్న. రాములు .శంకరయ్య. పరశురాం. సాగర్. రాజయ్య. సురేష్. సాంబయ్య. సంతు .లడ్డు .ప్రకాష్ .రాజబాబు. రాజేందర్. సురేష్. వీరన్న .మొగిలి. పోచయ్య. పున్నం . దేవేందర్. బాబు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ భవన్లో జరిగిన మేడే కార్మికవర్గం సభలో పాల్గొన్న బిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం!!



అక్షర విజేత, శివంపేట.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సదర్భంగా హైదరాబాద్ లోని బిఆర్ఎస్ భవన్లో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ముఖ్య అతిథిగా హాజరైనారనికార్మిక వర్గం సభలో బిఆర్టియు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బి జె పి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతరేక చట్టాలను రద్దు చేయాలని డిమండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతరేక 44 లేబర్ కొడ్లను తక్షణమే రద్దు చేసి అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000/- రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల కార్మికులను బిఆర్ఎస్ పార్టీ కడుపులో పెట్టుకుని చూసుకున్నదని గుర్తు చేశారు. రానున్న రోజులలో కూడా బిఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల కార్మికుల న్యాయమైన డిమాండ్లను సాధించడంలో అండగా ఉంటుందని , వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించి అత్యధిక ఏం పి సీట్లు గెలిసెల బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు పని చేయాలని కోరారు. అదేవిధంగా మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి నీఉన్నత చదువులు చదివిన వ్యక్తి అని,అన్ని రంగాల ప్రజల సమస్య లు తెలిసిన వ్యక్తి అని,వారిని ఎం పి గా గెలిపించి పార్లమెంట్ కి పంపితే పేద ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటారనిఅన్నారు.అందువలన బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ ఎం పి అభ్యర్థి పి వెంకట్ రాంరెడ్డి ని కారు గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఆర్ టి యు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరివీరేశం విజ్ఞప్తి చేశారు.



వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించి అత్యధిక ఏం పి సీట్లు గెలిసెల బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు పని చేయాలని కోరారు. అదేవిధంగా మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి నీఉన్నత చదువులు చదివిన వ్యక్తి అని,అన్ని రంగాల ప్రజల సమస్య లు తెలిసిన వ్యక్తి అని,వారిని ఎం పి గా గెలిపించి పార్లమెంట్ కి పంపితే పేద ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుంటారనిఅన్నారు.అందువలన బి ఆర్ ఎస్ పార్టీ మెదక్ ఎం పి అభ్యర్థి పి వెంకట్ రాంరెడ్డి ని కారు గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బి ఆర్ టి యు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరివీరేశం విజ్ఞప్తి చేశారు.




విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్

# శ్రీ నటరాజ నృత్య అకాడమీ

## ఆడపిల్లలు మరియు మొగ పిల్లలు

## సమ్మర్ స్పెషల్ క్యాంపు




అక్షర విజేత, తాండూర్
శ్రీ నటరాజ నృత్య అకాడమీ బి, రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం తాండూరు పట్టణంలోని మాధురి గ్యాస్ ఆఫీస్ వెనక గుమస్తా నగర్ కాలనీ శ్రీ నటరాజ నృత్య అకాడమీ ప్రారంభోత్సవం మే నెల బుధవారం నుండి తేదీ 1-5-2024 నుండి క్లాసులు.ప్రారంభం మా దగ్గర కూచిపూడి. వెస్టర్న్. సెమీ క్లాసికల్. ఫోక్. కథక్. బేసిక్స్, యోగ మరియు జుంబా డ్యాన్స్. 25 రోజులు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడును.సక్తి గలవారు. ఈ క్రింది ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.
8186058110,9666359896

## పోలీసు యాక్ట్ అమలు
## జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (మే 01వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి డా.శ్రీ.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.
జిల్లా పోలీసు ఉన్నత అధికారి,
మెదక్ జిల్లా.

## ప్రతిభవంతులైన పదవ తరగతి విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ.... అజిత వేజెండ్ల...



అక్షరవిజేత,భీమవరం:
శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయంలో పదవ తరగతిలో అచ్యుతమైన మార్కులు సాధించిన విద్యార్థులకు పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత అభినందించి ఆశీర్వదించి, విద్యతోపాటు సమాజంపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా క్యారెక్టర్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని నేను కూడా పట్టుదల దీక్షతో ఈ స్థితికి వచ్చానని విద్యార్థులలో తల్లిదండ్రులను కూడా అభినందించారని రంగ సాయి తెలిపారు.కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ భీమారావు, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ అక్కినేని కిషోర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ ,విద్యార్థినుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



# మోడీపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాక్యాలు అర్థరహితం
## చిల్లార రాజకీయులు మానుకోవాలి
## ఎంపీ ధర్మపురి అరవింద్




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : దేశ ప్రధాని మోడీపై రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాక్యాలు అర్థరహితమని, హుందాగా మాట్లాడాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ ఒకవైపు ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రపంచానికే ఆదర్శ నాయకుడిగా అన్ని దేశాలు అభివర్ణస్తుంటే, కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోడీపై ఇష్టంవచ్చినట్లు మాట్లాడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు పదవులపై ఆశ లేదని, ప్రజలకు సేవచేసే మంచి నాయకుడు కోసం వచ్చామన్నారు రేవంత్ భాష, కేసీఆర్ భాష రెండు ఒకేలా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని ధ్వజమెత్తారు. తీరు మారకుంటే రేవంత్ రెడ్డి చరిత్రలో 420లా మిగిలిపోతావని విమర్శించారు. దేశంలోనే అత్యంత ఎజెండాతో ఈ ఎన్నికలు కొనసాగుతున్నాయన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి ఆరుగ్యారెంటీలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు కాలయాపన చేస్తున్నాడు తప్ప చేసిందేమీ లేదన్నారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ విషయంలో రేవంత్ రెడ్డి రోజుకో ప్రకటన చేస్తున్నారన్నారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని వేసిన కమిటీ కాలయపాన చేయడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. పసుపు బోర్డుపై పదేపదే రాలేదని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు, ఇందూరు గడ్డపైనే పసుపు బోర్డు తీసుకోవస్తామని ధర్మపురి అరవింద్ నొక్కి చెప్పారు. అవగాహన రాహిత్యంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. అధికార యావ కోసం కాంగ్రెస్ నాయకులు రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. జీవన్ రెడ్డి 17సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నావ్, వయసుకు తగ్గట్టు మాట్లాడాలని, రోజుకో అబద్ధం చెప్పి ప్రజలను మోసం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భారీ మెజార్టీతో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె గంగారెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కాంగ్రెస్ లో చేరిక.



అక్షర విజేత అలంపూర్
జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మండల పరిషత్ మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్ తన అనుచరులతో కలిసి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గౌడ సామాజిక వర్గంతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రకాష్ గౌడ్ ఎంపీ ఎన్నికల్లో సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అయిజ మండలంలో బీఆర్ఎస్ ఓటు బ్యాంకుపై ప్రభావం చూపే అవకాశం ఉంది.గత నెలరోజుల క్రితం స్థానిక సంస్థల ఎమ్యెల్సి ఎన్నిక సందర్బంగా అయిజ మండల బీఆర్ఎస్ పార్టీ నుండి వివిధ గ్రామాల నాయకులతోపాటు అయిజ పట్టణానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశం ఉంది.

## కార్మికులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
## మేడే సందర్భంగా ఏఐటియుసి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు



అక్షర విజేత మరిపెడ:-ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా సమతి సభ్యులు డాక్టర్ అబ్దుల్ రోషీద్ ఏఐటియుసి కార్మికులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, నిత్యం పనులలో బిజీగా ఉండే కార్మికులు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి రుగ్మతలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. పనితో పాటు ఆరోగ్యపై కార్మికులు శ్రద్ధ వహించి నెల ఒక్కసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియు గౌరవ అధ్యక్షులు పానుగోతు రాంలాల్, పిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి నారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరుల అక్రమాలకు అంతేలేకుండా పోతుంది..!!
## ప్రభుత్వ కార్యాలయాల్లో నకిలీ విలేకరులదే హవా..!!
## నకిలి విలేకరులకే గౌరవ మర్యాదలు ఇస్తున్న ఉన్నతాధికారులు..!!
## సంస్థ గుర్తింపు కార్డు ఉంటే విలేకరులు కాదు..అని అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ విలేఖరులు..!!

అక్షర విజేత వీపనగండ్ల:
నకిలీ విలేకరుల అక్రమాలకు అంతే లేకుండా పోతుంది.ప్రధానమైన పత్రికల్లో కొందరు విలేకరులు పనిచేస్తుండేవారు.ప్రధానమైన పత్రికలను అడ్డం పెట్టుకొని అనేకమైన అక్రమాలకు పాల్పడితే ఆ పత్రికల యాజమాన్యాలు వాళ్లపై నిఘా ఉంచి పత్రికా రంగాల నుండి తొలగించడం జరిగింది.ప్రధానమైన పత్రికల నుండి తొలగించిన కొందరి విలేకరులు ప్రభుత్వ కార్యాలయాల్లో చలామణి అవుతూ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ అనేకమైన అక్రమాలకు పాల్పడుతున్నారని వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ మండల కేంద్రాల విలేకరులు గుసగుసలాడుతున్నారు.పత్రికా రంగాల నుండి తొలగించినప్పటికీ ఉన్నతాధికారులు మాత్రం వారికే సరైన ప్రాధాన్యత ఇస్తున్నారని కొందరు విలేకరులు విమర్శిస్తున్నారు.అక్రమాలకు పాల్పడినందుకే పత్రికా రంగం నుండి తొలగించడం జరిగిందని అధికారులు ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నానికమైంది..?? ఇంకా మేము అదే పత్రిక రంగంలో పనిచేస్తున్నామని ప్రభుత్వ కార్యాలయానికి వస్తే ఉన్నతాధికారులు ఎందుకు ఆ పత్రిక సంస్థ ఐడి కార్డును అడగడం లేదు..!! వారిని ఎందుకు గుడ్డిగా అధికారులు నమ్ముతున్నారని మండల ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. సంస్థ గుర్తింపు కార్డు ఉన్న విలేకరులు వివిధ అంశాలపై అనునిత్యం వార్తలు రాస్తుంటే ఈ వార్తలలో వాస్తవాలు కావని తప్పుడు ప్రచురియం చేస్తున్నారని ఉన్నతాధికారులు నకిలీ విలేకరులతో చేతులు కలిపి అనేకమైన కుట్రలకు తెరలేపుతుంటారు. అక్రిడేషన్ కార్డు ఉంటేనే విలేకరి అంటూ నాన్అక్రిడేషన్ విలేఖరి అని మిగతా విలేకరుల ముందు కించపరిచే విధంగా కొందరు ఉన్నత అధికారులు ప్రయత్నాలు చేస్తుంటారు. మరి అధికారులు ప్రధానమైన పత్రిక రంగాల నుండి తొలగించినటువంటి విలేకరులను ఎందుకు గుర్తించలేకపోతున్నారు.వనపర్తి జిల్లా కేంద్రాల్లోని వివిధ మండల కేంద్రాలలో అనేకమైన పత్రిక రంగంలో పనిచేస్తున్నామని నకిలీ విలేకరులు తెరలేపుతున్నారు.నకిలీ విలేకరులు ఉన్నత అధికారుల ముందు చలామణి అవుతుంటే..?? వారికే ఎందుకు అధికారులు గౌరవ మర్యాదలు కల్పిస్తున్నారని కొందరు విలేకరులు మండిపడుతున్నారు.యాజమాన్యం సంస్థ నుండి ఐడికార్డ్ ఇచ్చినటువంటి విలేకరులు అనునిత్యం నిజాన్ని నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలికి తీస్తుంటే ఆ విలేకరులపై కొందరు ఉన్నతాధికారులు కుట్రపూరితమైన ప్రయత్నాలు ఎందుకు చేస్తారని వివిధ మండలాల ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. నకిలీ విలేకరులకు గౌరవ మర్యాదలు ఇస్తున్నటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన ఉన్నతాధికారులు ఎవరు నిజమైన విలేకరి..!!ఎవరు నకిలీ విలేకరి..?? అని అధికారులు గుర్తించాలని వివిధ మండలాల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలపై ప్రెస్ బోర్డును అమర్చుకొని తిరుగుతున్నటువంటి నకిలీ విలేకరులపై ఉన్నతాధికారులు నిఘా ఉంచి చట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలోని విలేకరులు సూచిస్తున్నారు.

## ఓటు అనే ఆయుధం ద్వారా జగన్మోహన్ రెడ్డిని ఓడించండి-సమతా సైనిక్ దళ్



అక్షర విజేత: చింతలపూడి
నా ఎస్సీలు అంటూ ఎస్సీలను 50 ఏళ్లు వెనక్కి నెట్టేసిన జగన్మోహన్ రెడ్డి. ఏలూరు జిల్లా చింతలపూడిలో సమత సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు చింతలపూడి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైయస్సార్ పార్టీ దళితులకు కనీస గౌరవం ఇవ్వకుండా 50 సంవత్సరాలు వెనక్కి నెట్టేసి దళితులను అనగదొక్కి చరిత్ర సృష్టించిందని సురేంద్ర అన్నారు. గద్దెనెక్కిన ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా దళిత సంఘాలను కానీ ప్రజా సంఘాలను కానీ కలవనీ వ్యక్తి సీఎం జగన్. మొత్తంగా తన జాతి వారికి ప్రాధాన్యతనిస్తూ ఎస్ఎల్ ను వెనక్కినట్టేసిన ఘన చరిత్ర కలిగిన వ్యక్తిగా, ఎస్సీలకు గత ప్రభుత్వంలో ఇచ్చిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి, ఎస్సీ ఎస్టీ సప్లై నిధులను నవరత్నాలకు దారి మళ్ళించిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఓటు అనే ఆయుధం ద్వారా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని అతని ఓడించాలని పిలుపునిచ్చారు.



## అభివృద్ధి, సంక్షేమాన్ని గెలిపించండి....

## పరిపాలనలో ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచిన జగన్...

## లిరాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

లిఅక్షర విజేత ,భీమవరం:

వచ్చేనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సంక్షేమాన్ని, అభివృద్ధిని గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలం కొమరాడ గ్రామానికి చెందిన సుమారు 50 మంది జనసైనికులు, వీరవాసరం మండలం తొలేరు గ్రామానికి చెందిన జన సైనికులు భారీగా బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయ పార్టీలని, ఎన్నికల అనంతరం అభివృద్ధి సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డి సహకారంతో భీమవరం నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ఇతర పార్టీలు నాయకులు, కార్యకర్తలు తనతో కలిసి రావాలన్నారు. 2019 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ భీమవరం నుండి నేరుగా పోటీ చేయడం, ఆ సమయంలో ఆయన ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉండడంతో తనను అభిమానించే వారు కూడా తనను విడిచిపెట్టి పవన్ కళ్యాణ్ కు అండగా నిలబడ్డారని అన్నారు. కాని ఈ 58 నెలల కాలంలో తాను చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు కూడా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసీపీలో చేరారు.

## కాంగ్రెస్ నాయకులు మస్జీద్, చర్చ్ లపై ప్రమాణం ఎందుకు చేయరు.?

## బిజెపి ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రైతు రుణమాఫీ చేస్తామని హిందూ దేవాలయాలపై ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మస్జీద్, చర్చి లపై ఎందుకు చేయరని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నాడు బోధన్ నియోజకవర్గంలోని సాలూరలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ దేశంలో రామ రాజ్యం రావాలంటే మరోసారి మోడీని గెలిపించాలని కోరారు. బీసీ, ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు లపై కాంగ్రెస్ దొంగ నాటకాలు ఆడుతుందని విమర్శించారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ ని తమ ప్రభుత్వం తెరిపిస్తుందని, దేశంలో ఇప్పటివరకు మూతపడిన 66 షుగర్ ఫ్యాక్టరీ లను పునః ప్రారంభించిన బిజెపి కేంద్ర ప్రభుత్వం బోధన్ షుగర్ ఫ్యాక్టరీని కూడా తెరిపిస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన కొరకే నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటీ వేసిందని విమర్శించారు. మరో ఐదు సంవత్సరాలు రేషన్ ఉచిత బియ్యం ఇస్తామని తెలిపారు. మోడీ సర్కారు తీసుకున్న చర్యలతో ఆర్థికంగా దేశం బలపడిందని తెలిపారు. ఈ సారి ఎన్నికల్లో 400 కు పైగా స్థానాల్లో గెలిచి యూనిఫామ్ సివిల్ కోడ్ ను అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను చూస్తే హిందూ సమాజం భయపడేలా ఉందని అన్నారు. రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ఉపాధి హామీ డబ్బులు ఇవ్వకుంటే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ప్రవీణ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, బోధన్ బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై కార్మికులు ఉద్యమించాలి !

## సిఐటియు మెదక్ జిల్లా ఆధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి డిమాండ్!!




అక్షర విజేత ,శివంపేట.

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా శివ్వంపేట మండలం లోని శభాషపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుగుణ పరిశ్రమ తో పాటు చండి విద్యుత్ ఏయి కార్యాలయం వద్ద సిఐటియు జెండా కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా ఆధ్యక్షుడు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మెదక్ జిల్లా ఆధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు పోరాడాలని, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని, కార్మికులకు కనీస వేతనం 26000 సాధించుకునే వరకు, ప్రభుత్వ రంగాన్ని కాపాడుకునే దిశగా సిఐటియు పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నది. 1886 మే 1 న చికాగో నగరంలోని హే – మార్కెట్లో 8 గంటల పని దినం కోరుతూ లక్షలాదిమంది కార్మికుల ప్రదర్శన పై ఆనాడు పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ప్రదర్శన కారులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారన్నారు. ఆ పోరాట ఫలితంగానే ఈరోజు 8 గంటల పని దినం చట్టబద్ధం చేయబడిందన్నారు. 1890 మే 1న అమెరికా కార్మిక సంస్థ ప్రతి ఏటా మే 1న కార్మిక దినోత్సవాన్ని జలపాలని పిలుపునిచ్చిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు 138 ఏళ్ల క్రితం కార్మికులు సాగించిన పోరాటాల ఫలితంగానే ప్రపంచ కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయన్నారు. ఆ రోజు నుంచి మే డే కార్మికుల రోజుగా ఏర్పడిందన్నారు. ఆ పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలు ఆర్పించారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను అన్ని రద్దు చేసిందన్నారు. వాటిని నాలుగు లేబర్ కోడ్ లుగా కుదించిందన్నారు. కానీ కార్మిక చట్టాలను సవరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగమంతా ముఖ్యంగా రైల్వేలు, ఆర్టీసీ లాంటి అనేక ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటు రంగాలకు అప్ప చెప్పేందుకు బిజెపి పార్లమెంటులో చట్టాలు చేస్తున్నారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగాలలో అనేక మార్పులు తీసుకురావడం ద్వారా ఈరోజు కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఈరోజు మేడే సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, కార్మికులకు సెలవు ఇవ్వాలన్నారు. కానీ ప్రభుత్వం సెలవు ఇవ్వకుండా అనేక పరిశ్రమలు, ప్రభుత్వ కార్యాలయంలో అసంఘటిత కార్మికులు మరియు కింది స్థాయి కార్మికులతోటి ఈరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. షాపులు కొనసాగుతున్నాయన్నారు. ఒకవేళ ఎవరితోనైనా కార్మికులతో పని చేయిస్తే వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలి. లేదంటే వేతనం ఇవ్వాలి ఆ రకంగా ఈరోజు పరిస్థితులు లేవన్నారు మే డే సెలవులు రద్దు చేస్తే దాని పునరుద్ధరణ కోసం సిఐటియు అనేక కార్మికులను ఐక్యం చేసి అనేక పోరాటాలు చేసిందన్నారు.మండలం లోని కొన్ని పరిశ్రమ లు మేడే రోజు కూడా కార్మికుల చేత చేయించుకుంటున్నాయని వెంటనే లేబర్ అధికారులు తనిఖీలు చేసి ఆ సంస్థల, మీద కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. మేడే సాక్షిగా రేపు రాబోయే రోజుల్లో కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని, అసంఘటిత కార్మికులు ఐక్యం కావాలని సిఐటియు పిలుపునిస్తున్నది అన్నారు.మేడే సందర్భంగా శివ్వంపేట మండల కేంద్రం తో పాటు,గూడూర్, తిమ్మాపూర్,చండి దొంతి,పిల్లుట్ల, లిగొజిగూడా, రత్నపూర్, కొత్తపేట, అల్లిపూర్, దంతనపల్లి ,చెన్నపూర్ లలో వివిధ రంగాల కార్మికులతో కలిసి సీఐటీయూ జెండాలు ఎగరవేయడం జరిగిందన్నారు ,అలాగే గోమారం,చినగొట్టముకలగ్రామంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ జెండాలు ఎగరవేశారన్నారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకురాలు విజయలక్ష్మి, ముత్యాలు, నర్సింహులు, శంకర్,గోపమ్మ,రేణుక,సలీం, రజినీకాంత్ ,ప్రవీణ్,కృష్ణ, ఆంజనేయులు,వెంకటేష్, వివిధ రంగాల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారం భాగంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి,రాజ వర్ధన్ రెడ్డి

## ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు

అక్షర విజేత, తాండూర్



తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి ,రాజావర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్లమెంట్ తాండూర్ ఎన్నికల ఇంచార్జ్ కొనగాల మహేష్, యువజన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణం రాజు , ఎంపీపీ అజయ్ ప్రసాద్, పార్టీ యువజన నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## భీమవరం మర్వాడి వీధిలో ది బులియన్ ధర్మకాటా అసోసియేషన్ ఆత్మీయ సమావేశం....

## కూటమిని గెలిపిద్దాం.. సంక్షేమానికి పెద్దపీట వేసుకుందాం .

## మాజీ ఎమ్మెల్యే అంజిబాబు



లిఅక్షరవిజేత,భీమవరం:

పేదవారికి ఇళ్లు అందించింది మేమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) అన్నారు. స్థానిక భీమవరం మర్వాడి వీధిలో ది బులియన్ ధర్మకాటా అసోసియేషన్ ఆత్మీయ సమావేశాన్ని అసోసియేషన్ అధ్యక్షులు విజ్జురోతి వెంకటరమణ, కార్యదర్శి యక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ ఐదేళ్ళలో పేదలను జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని,జగన్ ప్రభుత్వం మరల వస్తే పేద ప్రజలంతా వలసలు వెళ్ళడమేనని అన్నారు. నేను సింహాసనం కోసం కాదని, మీకు సేవా చేయడమే నా లక్ష్యమని అన్నారు.

## సంపద సృష్టించే కార్మికుడి పండగ దినం “మేడే” ఘనంగా జరుపుకున్న చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కార్మిక సోదరులు

అక్షర విజేత ,చొప్పదండి:



చొప్పదండి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్మిక సంఘం అద్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంఘం అద్యక్షులు సిరికొండ శంకరయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి వేల్పుల కొమురయ్య,ఉపాద్యక్షులు మండల పోశమల్లు,కోశాధికారి చిల్ల రాజు,మారం గంగమల్లు,బత్తిని మైసయ్య,రేగుల తిరుపతి,ఉత్తె%శీ% చిన్నులు,అరిగె శంకరయ్య,పంబాల పెద్ద కనుకయ్య,పంబాల చంద్రయ్య, నమిలకొండ గంగయ్య, శంకరి ఐలయ్య, ఐలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొనాలలో ఘనంగా కార్మికుల దినోత్సవం



అక్షరవిజేత, బోథ్

మండల కేంద్రంలోని సొనాల గ్రామంలో ఏఐటియూసీ ఆధ్వర్యంలో మేడే సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో భవన సంఘ, కార్మిక, కర్షక కూలీలు పాల్గొన్నారు అధ్యక్షులు శంకర్ కొండమడుగు మాట్లాడుతూ డా అంబేడ్కర్ వల్లనే కార్మిక వ్యవస్థ ఏర్పడిందని మగవారితో సమానంగా మహిళలకు సమాన పనికి సమాన వేతనం లభిస్తుంది అని అన్నారు కార్యక్రమంలో ఆశన్న, గొర్రె అశోక్, విశాల్ మేస్త్రి, రామ్మూర్తి, ఆటో యూనియన్ కార్యవర్గము, అన్ని కార్మిక సంఘ నాయకులు మరియు సామాజిక కార్యకర్త గాజుల పోతన్న, అమృత రావు, సోమన్న, తుల హరీష్, సి అనిల్ లు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
గురువారం మే 2,2024
హైదరాబాద్

## బీఆర్ ఎస్ అధినేత కేసిఆర్ సభ కు తరలిన13వ వార్డు పార్టీ శ్రేణులు



అక్షర విజేత మరిపెడ:–
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీ ఆర్ యస్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ మాలోతు కవిత గెలుపు కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మున్సిపల్ కేంద్రంలో 13వ వార్డు లో వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి నాయకత్వంలో పలువురు క్రియాశీల కార్యకర్తలు బహిరంగ సభ కు తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడారు. కవిత మ్మ ను మరోసారి గెలిపించి తీ రాలన్నరు. ఆయన వెంట. గంట్ల శ్రీని వాస్ రెడ్డి, ముడిరెడ్డి రంగారెడ్డి, 2 గంట్ల శ్రీని వాస్ రెడ్డి, చింతల వెంకేశ్వ ర్లు, రమేష్ రెడ్డి, ముదిరేడ్డి శ్రీనివాస్ రెడ్డి, మదు, ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కృష్ణ చారి తదితరులు తరలి వెళ్లారు.

## దేవరంపాడులో అంబటి ఎన్నికల ప్రచారం



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజాదరణ కలిగిన ఏకైకనేత జగన్మోహన్ రెడ్డి అని, రానున్నది మళ్ళీ వైయస్సార్సీపి ప్రభుత్వమేనని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవరంపాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి స్వాగతం లభించింది. మహిళలు భారీ స్థాయిలో ఎదురేగి హారతి పట్టారు. ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం అంబటి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజల హృదయాలలో సుస్థిరంగా నిలిచిపోయారన్నారు . మాయమాటలు చెప్పి , ఉత్తిత్తి హామీలు ఇచ్చి , హామీలను తుంగలో తొక్కిన మోసగాడిగా చంద్రబాబునాయుడు నిలిచిపోయారన్నారు. కూటమికి ఓటేస్తే సంక్షేమాన్ని వద్దనుకున్నట్లేనన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి పేదల పక్షాన నిలిచిన జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలన్నారు. గ్రామంలో గత ఐదేళ్లలో 19.79 కోట్ల సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మీ అమూల్యమైన రెండు ఓట్లను సత్తెనపల్లిలో నాకు, నరసరావుపేట పార్లమెంటులో అనిల్ కుమార్ యాదవ్ కు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు . ముందుగా పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన వీధుల్లో ప్రచార వాహనంపై పర్యటించారు. ముఖ్య నేతల నివాసాలకు వెళ్లి స్థానిక పరిస్థితులను చర్చించారు. అంబటి ప్రచారంలో యువకులు , మహిళలు, వృద్ధులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ప్రచారంలో రాజుపాలెం ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి జెడ్పిటిసి దొంతి రెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి గ్రామ సర్పంచి పత్తిపాటి దీనమ్మ కోటేశ్వరరావు మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు రాజుపాలెం మండల అభివృద్ధి కమిటీ చైర్మన్, మర్రి సుబ్బారెడ్డి సర్పంచులు సానికొమ్మ శ్రీనివాసరెడ్డి పులిబండ్ల అశోక్ మాజీ సర్పంచి బండి కోటి నాగిరెడ్డి నెమలిపురి ఎంపీటీసీలు కందులూరి నాగేశ్వరరావు మస్తాన్రావు వైసీపీ నాయకులు హరి నాగేశ్వరరావు ఆలాఅనంతరామయ్య బాసు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అబ్బాయి పాలెం లో ఘనంగా 138వ మే డే ఉత్సవాలు....!

### నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి...!

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అలవాల వీరయ్య



అక్షర విజేత మరిపెడ:–
నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని కార్మిక హక్కులను కాలరాస్తుందని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ బిజెపిని గద్దె దించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సంబరాలను పురస్కరించుకొని అబ్బాయపాలెం గ్రామంలో బుధవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో 138వ మేడే సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాను గ్రామ అధ్యక్షులు జినక సైదులు ఎగరవేయగా, సిపిఎం ఎర్రజెండాను సీనియర్ సిపిఎం నేత నందిపాటి వెంకన్న ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో అల్వాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ దారులకు తాకట్టు పెట్టే విధంగా చేస్తున్నారని, ధ్వజమెత్తారు. 18 86 చికాకు నగరంలో 18 గంటలు పనిగంటలు తగ్గించాలని కార్మిక మెరుపు సమ్మెలో జరిగిన విరోచిత పోరాటంలో వేలాదిమంది కార్మికులు నేలకొరిగారని వారి అమరస్ఫూర్తితో ఏర్పడిన ఎర్రజెండా కార్మికులకు కర్షకులకు కష్టజీవులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎర్ర జెండా తోనే కార్మిక హక్కులు సాధించుకుంటామని అలవాల వీరయ్య స్పష్టం చేశారు. ఈ నేపద్యంలో ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి భారత ప్రజాస్వామ్య లౌకిక తత్వాన్ని కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, మండల నాయకులు బాణాల రాజన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సెక్టార్ నాయకురాలు విజయలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, గ్రామ అధ్యక్షులు జినక జామ్మూర్తి, కార్యదర్శి జినక సైదులు, సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామెండ్ల వెంకన్న, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జినక ఉపేందర్, జినక చంద్రయ్య, జిన్న నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొండేపూడి గ్రామంలో కలవపూడి శివ విస్తృత ఎన్నికల ప్రచారం...



లిఅక్షర విజేత ,భీమవరం:
ఎన్నికల ప్రచారంలో ఉండి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ దూసుకుపోతున్నారు. ఉండి నియోజకవర్గంలో వెనుకబాటును గుర్తు చేస్తూ తాను ఎమ్మెల్యేగా గెలిచి వచ్చిన వెంటనే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భగా స్థానిక సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నారు.ఉండి నియోజకవర్గంలో పాలకోడేరు మండలంలో కొండేపూడి గ్రామం లో కలవపూడి శివ పర్యాటించారు....సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు...ఈ సందర్బంగా కలవపూడి శివ మాట్లడుతూ..దశాబ్దాల కాలంగా జఠిలంగా ఉన్న కొండేపూడి స్మశాన వాటిక కు బ్రిడ్జి నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు..కోండేపూడి స్మశాన వాటిక పూర్వం కాలువ అవతల నిర్మించారనని..ఇప్పుడు ఎవ్వరైన కోండేపూడి లో చనిపోతే పడవలో అవతలకీ తీసుకెళ్లవలసి వస్తుందన్నారు...దీర్ఘకాలికంగా ఈ సమస్య ఉందని ప్రజలు ఎదుర్కొంటున్న విధంగా ఇబ్బందులు పడుతున్నారో స్వయంగా ఆయనే పడవలో ప్రయాణించి ఆ సమస్య కు శాశ్వత మార్గం చూపుతామన్నారు...ప్రజలు ఇంకా పడవ మార్గం కాకుండా ఐరన్ బ్రిడ్జి మీద వెళ్లే విధంగా ఐరన్ బ్రిడ్జి నిర్మాణం చేస్తానని తెలిపారు..గతంలో ఈ ప్రయత్నం చేసానని కాని ఈసారి బ్రిడ్జి నిర్మాణం చేసి చూపెడతమన్నారు..బ్రిడ్జి నిర్మాణం వల్ల కొండేపూడి ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు...గెలిచిన వెంటనే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలతో పాటు స్థానికంగా నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్యతో పాటు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## బూరుగుపల్లి లో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం

### జడ్పీటీసీ మాజీ చైర్మన్ ముత్తహర్ షరీఫ్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ పార్టీ తు.చ. తప్పకుండా అమలు పరుస్తుందని జెడ్పిటిసి మాజీ చైర్మన్ ముత్తహర్ షరీఫ్, మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ సంయుక్తంగా తెలిపారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా అందరికీ న్యాయం చేసే ఏకైక పార్టీ అని వారు కొనియాడారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గణేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గణేష్, షబ్బీర్, హరీష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుష ప్రేమ్ దాస్, మండల అధ్యక్షులు మధుకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట విరుద్ధం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గత రెండు మూడు రోజుల నుండి కొన్ని దిన పత్రికలలో జిల్లాలోని డయాగ్నొస్టిక్ స్కానింగ్ సెంటర్లకు సంబంధించిన ఆర్టికల్స్ ప్రచురణ కావడం వలన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ మహిళ అధికారి ద్వారా దాడులు నిర్వహించి ముమ్మరంగా తనిఖీలు చేసి విచారణ నిర్వహించారు. ఎక్కడనైనా డయాగ్నోస్టిక్స్ స్కానింగ్ సెంటర్లలో ఎవరైనా అమ్మాయిల ఫోటోలు తీయడం లేదా అమ్మాయిలతో తప్పుగా ప్రవర్తించడం, అమ్మాయిలను బెదిరించడం ఏమన్నా సంఘటనలు జరిగి ఉంటే పుట్టేటటువంటి పిల్లల గురించి లింగ నిర్ధారణ పరీక్షల ద్వారా స్కానింగ్ లో గుర్తించి చెప్పడం అనేది చట్ట ప్రకారము నిషేధమని అన్నారు. ఆ విధంగా ఎవరైనా చెప్పినట్లయితే వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్, మహిళ అధికారి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా డయాగ్నోస్టిక్ స్కానింగ్ సెంటర్లలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



అక్షరవిజేత,టేక్మాల్ :
ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు అధ్యక్షులు పెంటయ్య ఆధ్వర్యంలో మేడే కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన టేక్మాల్ బస్టాండ్ లో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు అధ్యక్షులు పెంటయ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల వీరప్ప, నాయికోటి

## సంక్షేమం, అభివృద్ధి చేసాం కాబట్టే ఓటు అడుగుతున్నాం... చంద్రబాబుకు, కూటమికి ఓటు అడిగే హక్కు ఎక్కడుంది... ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి కి ప్రజానీరాజనం...



అక్షరవిజేత,భీమవరం: సంక్షేమం, అభివృద్ధి చేసాం కాబట్టే ప్రజల్లోకి వెళ్లి ఓటు అడుగుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అయితే ప్రజలను మోసం చేసిన చంద్రబాబు, కూటమికి ఓటు అడిగే హక్కు ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన బుధవారం సాయంత్రం ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాలతో కలిసి భీమవరం మండలంలోని కొమరాడ, అనాకోడేరు, ఎల్విఎన్ పురం, గొల్లవానితిప్ప గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో 650 కి పైగానే హామీలను ఇచ్చి ఇదే కూటమి పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చారని, అయితే ఒక్క హామీని కూడా ఆయన అమలు చేయలేదని గుర్తు చేశారు. దీని ఫలితంగా 2019లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు 23 సీట్లు ఇచ్చి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అయితే మళ్లీ మరోసారి అధికారంలోకి వచ్చి దాచుకోవడానికి, దోచుకోవడానికి సిద్ధపడుతున్న చంద్రబాబు కూటమి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో పేరుతో ప్రజలను వంచించి తద్వారా ముఖ్యమంత్రి సీటు ఎక్కడానికి చంద్రబాబు తహతహలాడుతున్నారని, కాని ఆయన అనుకున్నట్లుగా ప్రతిపక్షంగా కూడా డిపాజిట్లు దక్కవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఎన్ని హామీలను ఇచ్చినా ప్రజలు మాత్రం వాటిని నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. భీమవరం నియోజకవర్గంలో తాను చేసినన్నీ అభివృద్ధి పనులు ఉమ్మడి కూటమి అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు ఎప్పుడైనా చేశారా అని ఆయన ప్రశ్నించారు. పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన రామాంజనేయులు భీమవరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటి పడేలా చేశారని పేర్కొన్నారు. అభివృద్ధికి చిరునామాగా భీమవరం నియోజకవర్గాన్ని తాను తీర్చిదిద్దానని, మంత్రి పదవిని సైతం త్యాగం చేసి జిల్లా కేంద్రాన్ని భీమవరం కు తీసుకురావడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా భీమవరం మండలంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలను ఇచ్చి, వారికి రిజిస్ట్రేషన్ కలిగిన పట్టాలను కూడా ఇవ్వడం జరిగిందని, అంతేకాకుండా ఒక్కో గృహ నిర్మాణానికి 1 లక్షా 80 వేల నిధులను ఉచితంగా ఇవ్వడంతో పాటుగా, లబ్ధిదారుల కోరిక మేరకు బ్యాంకుల ద్వారా 35 వేల రూపాయల వరకు రుణాలు ఇప్పించడం కూడా జరిగిందన్నారు. మరో ప్రక్క ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు జలజీవన్ మిషన్ పథకంలో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. పనులు కూడా చాలా గ్రామాలలో జరిగాయని అన్నారు.

పదేళ్ల కాలంలో అంజిబాబు ఏం అభివృద్ధి సాధించారు...

పదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసిన అంజిబాబు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి సాధించారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రశ్నించారు. భీమవరం మండలం చిన అమిరం గ్రామంలో మంచినీటి పథకం పేరుతో 50 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించి ఆ భూమిలో మంచినీటి పథకం నిర్మించకుండా ఆ భూములను అంజిబాబు సొంతానికి రిజిస్ట్రేషన్ చేయించుకుని భీమవరం మండలంలోని త్రాగునీటి సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇదే మోసాన్ని వీరవాసరం మండలంలో కూడా చేయాలని అంజిబాబు ప్రయత్నించినప్పటికీ అక్కడి రైతులు తిరగబడటంతో తనకు ప్రయోజనం లేని మంచినీటి పథకాన్ని ఆయన నిర్మించకుండా, అండలూరు గ్రామంలో చిన్న మంచినీటి చెరువును త్రవ్వి వదిలేశారని అన్నారు. మల్టీప్లెక్స్ వద్ద పార్కింగ్ పేరుతో ఆర్ అండ్ బి రోడ్డును కూడా ఆక్రమించుకుని కోట్లాది రూపాయలను ఆయన అక్రమంగా ఆర్జించారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తులకు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయవద్దని వెల్లడించారు. చంద్రబాబు, ఆయన కూటమి హామీలను ప్రజలు నమ్మితే చివరకు బాధపడాల్సిన పరిస్థితులు తలెత్తుతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించుకుని, మరోసారి భీమవరం ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థినిగా గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.అమలు చేసిన విషయాన్ని ప్రజలు గుర్తించుకుని, మరోసారి భీమవరం ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థినిగా గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## బోధన్ నుంచి మిర్జాపూర్ కు రైలును పునః ప్రారంభిస్తా

### -షుగర్ ఫ్యాక్టరీ గెలవగానే తెరిపిస్తా..

### -సుదర్శన్ రెడ్డి బోధన్ ప్రాంతానికి చేసింది శూన్యం

### -బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తాను ఎంపిగా గెలవగానే జిల్లాలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, అలాగే బోధన్ నుంచి మిర్జాపూర్ కు వెళ్లే రైలును పునః ప్రారంభిస్తాని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం బోధన్ కేంద్రంలో ముఖ్య కార్యకర్తల పార్లమెంటు సన్నాక సమావేశం ఏర్పాటు చేసిన రమాకాంత్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఎలా ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఎలా ఉందని, దీన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ ను అనేక ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, బోధన్ కు రాకుండా కేసులతోటి బాధిస్తూ వేధిస్తున్న కాంగ్రెస్ పోలీసు రాజ్యమా, కాంగ్రెస్ రాజ్యమా ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం ఆడపిల్లకు తులం బంగారం ఎక్కడ అని, రైతుబంధు 15000 ఎక్కడ అని, పెన్షన్ 4000 ఎక్కడ అని, నిరుద్యోగ భృతి ఎక్కడ అని, కరెంటు లేక సాగునీరు, తాగునీరు లేదని, వచ్చిన నాలుగు నెలల్లోనే తెలంగాణ రాష్ట్రాన్ని అధ్వానంగా మార్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. స్థానికంగా ఉన్న ఎంపీ పోటీ చేస్తున్న జీవన్ రెడ్డి ఇద్దరు దోస్తులు నువ్వన్న గెలువు, నేనుఅన్న గెలుస్తా అనే విధంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రం గెలవదు. వారి ఏజెండా ఈ విధంగా ఉందిని ఆయన విమర్శించారు. వచ్చిన నాలుగు నెలల్లోనే ఇంత ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మనం నమ్మి మోసపోతే గోసపడతామని అన్నారు. సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ నియోజకవర్గానికి చేసింది శూన్యమని, నేను బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 45 డిస్ట్రిబ్యూటర్ సిమెంట్ కెనాల్ ద్వారా బోధన్ ప్రజలకు సాగునీరు తీసుకొచ్చానని, బ్రిడ్జిలు, హైవేలు, రోడ్లు నిర్మించానని ఆయన గుర్తుచేశారు. ఈనెల 13 తేదీన టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షకీల్ ఆమెర్ సుల్తానా, జడ్పీ చైర్మన్ విట్టల్ రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, కార్పొరేటర్లు, సొసైటీ చైర్మన్లు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదిలో మెదక్ సిద్దార్థ్ పాఠశాల ప్రభంజనం

## 10/10 జీపీఏ సాధించిన 14 మంది విద్యార్థులు

### ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందించిన సిద్దార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ చౌదరి - ప్రిన్సిపాల్ సంధ్యారాణి

అక్షరవిజేత,పాపన్నపేట

పదవ తరగతి ఫలితాల్లో మెదక్ సిద్దార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని సిద్దార్థ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కె శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి లు తెలిపారు. 14 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. 16 మంది 9.8, 39మంది 9.7, 20మంది 9.5, 19మంది 9.3, 23మంది 9.2, 9మంది 9.0 జీపీఏ గ్రేడ్లు సాధించారన్నారు. 142 మంది విద్యార్థులు 9.0 పైగా జీపీఏ, 51మంది విద్యార్థులు 8.0 పైగా జీపీఏ సాధించారని పేర్కొన్నారు. అత్యుత్తమ గ్రేడ్లను సాధించి సిద్దార్థ ప్రభంజనాన్ని మరోసారి నిరూపించారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించడంలో సిద్దార్థ గ్రూప్ ఆఫ్ స్కూల్ విద్యార్థులది అందవేసిన చెయ్యి అని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సిద్దార్థ్ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపల్ సంధ్యారాణి లు అభినందించారు. ఫలితాల సాధనకు కృషి చేసిన ఇంచార్జీలకు, ఆచార్య బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిక



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ రూరల్ మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ అధ్యక్షులు గణేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గణేష్, షబ్బీర్, హరీష్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనుష ప్రేమ్ దాస్, మండల అధ్యక్షులు మధుకర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరు

### -సహాయ రిటర్నింగ్ అధికారి తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ - 10 చేవెళ్ల పార్లమెంట్ ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు






అక్షర విజేత, తాండూరు

తాండూరు పట్టణం నంబర్ వన్ పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించబోయే ప్రిసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడమైనది . ఈ సందర్భంగా ఆర్.డి.ఓ గారు మాట్లాడుతూ – పార్లమెంటు ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పారదర్శకతతో పనిచేసి, ఎన్నికలను విజయవంతం చేయాలని సూచించడమైనది. ఏవైనా సందేహాలు ఉంటే మాస్టర్ ట్రైనర్ల వద్ద సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలియపరచడమైనది . మొదటి రోజు 250 పోలింగ్ సిబ్బందికి గాను 234 మంది పోలింగ్ సిబ్బంది నేడు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు . గైర్హాజరు అయిన పోలింగ్ సిబ్బంది: 16, రేపటి శిక్షణా కార్య క్రమానికి హాజరు కాని ఎడల, వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోనుటకు జిల్లా కలెక్టర్ గారికి నివేదించబడును.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు తారా సింగ్ , కిషన్ , మునిరుద్దీన్, మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు .

## మండలంలోని పలు గ్రామాలలోఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!!





అక్షర విజేత ,శివంపేట.

శివ్వంపేట మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ప్రజలకు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ,ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, సీనియర్ నాయకులు పిట్ల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబర్ లాయక్ మండలంలోని ముఖ్య నాయకులు మండలంలోని ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, గ్రామకమిటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం



అక్షరవిజేత,టేక్మాల్ :
ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు అధ్యక్షులు పెంటయ్య ఆధ్వర్యంలో మేడే కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రమైన టేక్మాల్ బస్టాండ్ లో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి సిఐటియు అధ్యక్షులు పెంటయ్య జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తుల వీరప్ప, నాయికోటి భాస్కర్,రవి,సదానందం, లక్ష్మయ్య, ఆశయ్య, దుర్గమ్మ, యాదమ్మ,గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలి మృతి

అక్షరవిజేత, బోథ్



మండలంలోని పరుపులపల్లే గ్రామానికి చెందిన అత్రం జంగు బుధవారం ఉదయం గ్రామంలోని ఉపాధి హామీ పనికి వెల్లి తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత అలసటగా ఉందని కుటుంబ సభ్యులకు చెపుతూనే ఒక్కసారిగా కుప్పకూలిపోయి మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు జంగుకు భార్య, 15 సంవత్సరాల లోపు గల ఐదుగురు ఆడపిల్లలు కలరు.

## ఉపాధి హామీని పనిని పరిశీలించిన: జడ్పీటిసి కె సి రెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి



అక్షరవిజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబాయి మండల కేంద్రము సమీపంలో జరుగుతున్న ఉపాధి హామీ పనిచేసే కూలీలను సందర్శించి ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు వాతావరణంలో తీవ్ర వేడి ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఓఆర్ఎస్ గాని మజ్జిగ గాని నీటిని గాని ఎక్కువగా సేవించి వడదెబ్బ నుంచి కాపాడుకోవాలని ఈ సందర్భంగా జడ్పీటిసి తెలిపారు.అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఉపాధి హామీ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు.ఉపాధి హామీ కూలీలు జడ్పీటిసి వెంకట్రావమ్మతో మాట్లాడుతూ తమకు చేసిన పనికి సరైన కూలీలు రావడంలేదని గత వారంలో 120 రూపాయలు మాత్రమే రోజు చొప్పున పడ్డాయని ఉపాధి హామీ పనికి రాని వారి పేర్లు కూడా మస్టర్లో చేరుస్తున్నారని ఈ సందర్భంగా జడ్పీటిసి గారికి కొందరు తెలియజేయడం జరిగినది.ఇట్టి విషయంపై వెంటనే అధికారులతో మాట్లాడి ఉపాధి హామీ కూలీలకు సరైన న్యాయం జరగాలని వారికి వచ్చే వేతనాలు సక్రమంగా పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చి వారికి కూలి పడే విధంగా చేయాలని ఎలాంటి అవినీతి జరుగొద్దని జడ్పీటిసి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి అధికారులను కోరారు.

రోజు చొప్పున పడ్డాయని ఉపాధి హామీ పనికి రాని వారి పేర్లు కూడా మస్టర్లో చేరుస్తున్నారని ఈ సందర్భంగా జడ్పీటిసి గారికి కొందరు తెలియజేయడం జరిగినది.ఇట్టి విషయంపై వెంటనే అధికారులతో మాట్లాడి ఉపాధి హామీ కూలీలకు సరైన న్యాయం జరగాలని వారికి వచ్చే వేతనాలు సక్రమంగా పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చి వారికి కూలి పడే విధంగా చేయాలని ఎలాంటి అవినీతి జరుగొద్దని జడ్పీటిసి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి అధికారులను కోరారు.



## అభ్యర్థుల సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి . ఉండి అసెంబ్లీ రిటర్నింగు అధికారి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య..



అక్షరవిజేత,భీమవరం:
బుధవారం స్టానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగు కళాశాలలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఉండి అసెంబ్లీ నియోజకవర్గనికి సంబంధించి ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ (ఇవియం)ల వినియోగానికి రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పోటీచేసే అభ్యర్థులు,గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఉండి, తణుకు, తాడేపల్లిగూడెం నియోజక వర్గాలు ఎన్నికల సాధారణ పరిశీలకుల ఎల్ నిర్మల్ రాజ్ సమక్షంలో ఉండి అసెంబ్లీ రిటర్నింగు అధికారి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ర్యాండమైజేషన్ ద్వారా ఏయే ఇవియంలు ఏయే పోలింగు కేంద్రానికి వినియోగించనున్నారో వివరించారు. ఈవిఎమ్ లు కేటాయించిన వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. ఉండి అసెంబ్లీ నియోజకవర్గం లో 239 పోలింగు కేంద్రాలకు సంబంధించి ఈవియంలను రెండవ విడతగా కంప్యూటరు ద్వారా ర్యాండమైజేషన్, బ్యాలెట్ యూనిట్ (బి యు -239 ), కంట్రోల్ యూనిట్ (సి యు - 239), 239-వివి ప్యాట్ల అభ్యర్థులు మరియు ఏజెంట్లు సంక్షమలో ఆరు రౌండ్లు కంప్యూటరు ద్వారా ర్యాండమైజేషన్ చేయడం జరిగిందన్నారు. పోలింగు కేంద్రాలకు కేటాయించడం, బియు లు, సియులు వివి ఫ్యాట్ 30 శాతం రిజర్వులో ఉంచడం జరుగుతుందని తెలిపారు, అనంతరం ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగు కళాశాల నందు స్ట్రాంగు రూమ్లో భద్రపరిచిన బియులు, సి యు లు, మరియు వివి ప్యాట్ల ను పోలింగు కేంద్రాల నెంబర్లు వారిగా స్ట్రాంగు రూమ్స్ లో అభ్యర్థులు సమక్షంలో పెట్టడంతో అభ్యర్థులు, ఏజెంట్లు సంతృప్తి వ్యక్తపరిచారాని ఉండి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగు అధికారి, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి. ప్రవీణ్ ఆదిత్య తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, ఉప తహసీల్దార్లు,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రౌడీ బ్యాచ్ లను పంపించేద్దాం.... కూటమి ప్రభుత్వం ఏర్పడినంతరం అన్ని సమస్యలను పరిష్కరిస్తాం



అక్షరవిజేత,భీమవరం:
భీమవరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం జగన్నాథపురం, రాయాకుదురు, కొణితివాడ, వీరవల్లి పాలెం, గవరపాలెం, మాడుగుపోలవరం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ పదేళ్లలో వీరవాసరంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామని, ఈ ఐదేళ్ల పాలనలో జగన్ బ్యాచ్ కక్ష కట్టి కేసులు పెట్టించారని, అక్రమ కేసులు పెట్టడమే జగన్ ప్రభుత్వం పని తీరు అని అన్నారు. ఇక ఈ ప్రభుత్వాన్ని సాగనంపేద్దామని, శాంతి పరిపాలనా అందించే కూటమికే మద్దతు ఇవ్వాలని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాలు వెలుగులు నిండుతాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జూలై నెలలో ఏప్రిల్ నుంచి పెంచిన పింఛన్ కలుపుకుని రూ 7 వేలు పింఛన్ ఇంటికి పంపిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతీ నెల రూ 1500 ఆర్థిక సాయం గురించి వివరించగా మహిళలు హారతులు ఇచ్చి మద్దతు తెలిపారు. మే 13న జరిగే ఎన్ని కల్లో గ్లాస్, కమలం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరిని గౌరవిస్తామని, వీరవాసరంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీరవల్లి చంద్రశేఖర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మద్దుల రాము , గంటా త్రిమూర్తులు, మంతెనకనకదుర్గ ప్రసాద్ రాజు, ఆకుల కృష్ణ, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, జనసేన, టిడిపి, బిజెపి కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

## స్వామిరెడ్డి భౌతిక దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించిన: జడ్పీటిసి కెసిరెడ్డి వెంకట్రామమ్మ చిన్నారెడ్డి



అక్షరవిజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామ వాస్తవ్యులు మాజీ సర్పంచ్ గా ఉపాధ్యాయునిగా నిబద్ధతతో నిజాయితీతో ఎంతో ప్రజా సేవ చేసి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది సమాజానికి సేవ చేసినటువంటి మహనీయుడని స్వామి రెడ్డి సార్ సేవా భావం ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడని సర్పంచ్ గా లక్ష్మీపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథం నడిపించిన నాయకుడని ఈ సందర్భంగా జడ్పీటిసి సంబోదించారు.స్వామి రెడ్డి సారు మరణం బాదపూరితమైనదని వారికి పూలమాలతొ శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు.

## భీమవరం మర్వాడి వీధిలో ది బులియన్ ధర్మకాటా అసోసియేషన్ ఆత్మీయ సమావేశం....

### కూటమిని గెలిపిద్దాం.. సంక్షేమానికి పెద్దపీట వేసుకుందాం .

### మాజీ ఎమ్మెల్యే అంజిబాబు



లిఅక్షరవిజేత,భీమవరం:
పేదవారికి ఇళ్లు అందించింది మేమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించామని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి పులపర్తి రామాంజనేయులు ( అంజిబాబు) అన్నారు. స్థానిక భీమవరం మర్వాడి వీధిలో ది బులియన్ ధర్మకాటా అసోసియేషన్ ఆత్మీయ సమావేశాన్ని అసోసియేషన్ అధ్యక్షులు విజ్జురోతి వెంకటరమణ, కార్యదర్శి యక్కల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఈ ఐదేళ్ళలో పేదలను జగన్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని,జగన్ ప్రభుత్వం మరల వస్తే పేద ప్రజలంతా వలసలు వెళ్ళడమేనని అన్నారు. నేను సింహాసనం కోసం కాదని, మీకు సేవా చేయడమే నా లక్ష్యమని అన్నారు.

## సంపద సృష్టించే కార్మికుడి పండగ దినం “మేడే” ఘనంగా జరుపుకున్న చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కార్మిక సోదరులు



అక్షర విజేత ,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్మిక సంఘం అద్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంఘం అద్యక్షులు సిరికొండ శంకరయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి వేల్పుల కొమురయ్య,ఉపాద్యక్షులు మండల పోశమల్లు,కోశాధికారి చిల్ల రాజు,మారం గంగమల్లు,బత్తిని మైసయ్య,రేగుల తిరుపతి,ఉత్తె%శీ% చిన్నులు,అరిగె శంకరయ్య,పంబాల పెద్ద కనుకయ్య,పంబాల చంద్రయ్య, నమిలకొండ గంగయ్య, శంకరి ఐలయ్య, ఐలవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొనాలలో ఘనంగా కార్మికుల దినోత్సవం



అక్షరవిజేత, బోథ్
మండల కేంద్రంలోని సొనాల గ్రామంలో ఏఐటియూసీ ఆధ్వర్యంలో మేడే సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో భవన సంఘ, కార్మిక, కర్షక కూలీలు పాల్గొన్నారు అధ్యక్షులు శంకర్ కొండమడుగు మాట్లాడుతూ డా అంబేడ్కర్ వల్లనే కార్మిక వ్యవస్థ ఏర్పడిందని మగవారితో సమానంగా మహిళలకు సమాన పనికి సమాన వేతనం లభిస్తుంది అని అన్నారు కార్యక్రమంలో ఆశన్న, గొర్రె అశోక్, విశాల్ మేస్త్రి, రామ్మూర్తి, ఆటో యూనియన్ కార్యవర్గము, అన్ని కార్మిక సంఘ నాయకులు మరియు సామాజిక కార్యకర్త గాజుల పోతన్న, అమృత రావు, సోమన్న, తుల హరీష్, సి అనిల్ లు పాల్గొన్నారు.